

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

రాష్ట్రానికి ఉన్న పెద్ద సమస్య జగనే. రాష్ట్రం బాగుపడాలంటే జగన్‌ను గద్దెదించాలి. జగన్ సొంత బాబాయ్‌ని చంపి నాపై నిందలు మోపారు. తెలంగాణలో బీజేపీతో టీడీపీ పొత్తుకు సమయం మించిపోయింది. తెలంగాణలో టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. ఇప్పటికే పోటీపై కమిటీ వేశాం. ఎక్కడెక్కడ పోటీచేయాలో కమిటీ ఫైనల్ చేస్తుంది. షెడ్యూల్‌కు ముందే టీడీపీ అభ్యర్థులను ప్రకటిస్తాం. టీడీపీ గేట్లు ఓపెన్ చేస్తే.. వైసీపీ విలీనం అయిపోతుంది.
- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2669.2 కి.మీ.**

29-8-2023
నడిచిన దూరం:
**22.5 కి.మీ.**

# ప్రత్యేక హోదా అంశంపైనే బీజేపీతో విభేదించా

## టీడీపీ జాతీయభావంతో ఉండే పార్టీ: చంద్రబాబు

- పార్టీ పుట్టినప్పటి నుంచే జాతీయ కూటముల్లో భాగస్వామిగా ఉంది
- ఏపీలో అవసరాన్ని బట్టి పొత్తులు
- మేం గేట్లు తెరిస్తే జగన్ పార్టీ క్లోజ్
- తెలంగాణలో ఒంటరిగానే పోటీ

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద సమస్య సీఎం జగనే అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. జగన్ ఓడిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో పిచ్చాపాటీగా చంద్రబాబు మాట్లాడుతూ.. టీడీపీ ఎప్పుడూ జాతీయ భావంతో ఉండే పార్టీ అని.. జాతీయ రాజకీయాలతో పార్టీకి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ప్రత్యేక హోదా అంశంపైనే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతో విభేదించినట్లు చెప్పారు. మిగతా విషయాల్లో కేంద్రంతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని వెల్లడించారు. ఈ విషయాన్ని గతంలో చాలాసార్లు చెప్పారని అన్నారు. 80వ దశకం నుంచే టీడీపీ జాతీయ కూటముల్లో భాగంగా ఉందన్నారు. ఇండియా కూటమికి నాయకుడు లేకపోవడం బీజేపీకి అనుకూల అంశం అన్నారు. ఇండియా కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి. ఎంతో రాజకీయ అనుభవం ఉన్నవాళ్లే మోదీని విమర్శించడం లేదు. మోదీ భారత్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు.

- మిగతా 2లో..



# మోసానికి మానవరూపం జగన్మోహన్‌రెడ్డి!




- పోలవరం పూర్తిచేసేది చంద్రబాబే...
- నిర్వాసితులకు న్యాయం చేసేది టీడీపీనే!
- 2017 సర్వేప్రకారం పరిహారం చెల్లిస్తాం
- గతంలో ప్రకటించిన ప్యాకేజికి కట్టుబడి ఉన్నాం
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం సిద్ధం
- పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో లోకేష్

5

లోపలి పేజీల్లో..

దివంగత హరికృష్ణకు చంద్రబాబు, ప్రముఖుల నివాళి
2

వర్షాకాలంలోనూ కరెంటు కోతలా?
7

జేపీ వెంచర్స్ జగన్ బినామీ...
8

కుప్పంలో ఎన్టీఆర్ సంజీవని అంబులెన్స్ ప్రారంభించిన నారా భువనేశ్వరి
9

బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి తెదేపాతోటే...
9

ఇసుక దోపిడీపై తెదేపా శ్రేణుల ఫిర్యాదుల వెల్లువ
11

## లోక్‌సభకు ముందస్తు ఎన్నికలా?

- అవునంటున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్
- సోమవారం ఇదేమాటన్న మమతా బెనర్జీ



2

## వంట మంటకు ఊరట

- సిలిండర్ ధర రూ.200 తగ్గింపు
- వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్రం శుభవార్త



# లోక్‌సభకు ముందస్తు ఎన్నికలా?

- అవునంటున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్
- సోమవారం ఇదేమాటన్న మమతా బెనర్జీ



లోక్ సభకు ముందస్తు ఎన్నికలు జరగవచ్చు అన్న చర్చ ఇటీవల కొంతకాలంగా జరుగుతున్న నేపథ్యంలో దీనికి బీహార్ ముఖ్యమంత్రి మంగళ వారం నాడు ఊతమిచ్చారు. నలందా ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికలకు అవకాశం ఉందని... ఈ విషయాన్ని నేను కొన్ని నెలల ముందే చెప్పానని నితీష్ సమాధానం ఇచ్చారు. సోమవారం నాడు లోక్ సభకు ముందస్తు ఎన్నికలు వస్తాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యను అయన దృష్టికి పాత్రికేయులు తీసుకురాగ నితీష్ ఆ విధంగా స్పందించారు.

దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను ఒకేత్రాటిపైకి తీసుకురావడానికి తాను చేస్తున్న ప్రయత్నం వెనుక తనకు ఎటువంటి అధికార వాంచ లేదని నితీష్ స్పష్టం చేశారు. బీజేపీని ఓడించేందుకు విపక్ష పార్టీలన్ని ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.

విపక్ష పార్టీల కూటమి 'ఇండియా' తదుపరి సమావేశం ఈ నెల 31, వచ్చేనెల 1 తేదిల్లో ముంబాయిలో జరగనున్న తరుణంలో నితీష్ పార్టీ జనతాదళ్ (యునైటెడ్) ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రతిపక్షాల కూటమి కన్వీనర్ గా కాంగ్రెస్ నాయకుడు ఉండటమే సబబు అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. 'ఇండియా ' కన్వీనర్ గా నితీష్ పేరును శివసేన (థాకరే) గతంలో ప్రతిపాదించగా నితీష్ దానిపట్ల ఆసక్తిగా లేరని అ నాయకుడు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆ పదవిని చేపడితే బాగుంటుందని కూడా జేడీయూ నాయకుడు వ్యాఖ్యానించారు.

షెడ్యూల్ సమయం కంటే ముందుగానే లోక్ సభకు ఎన్నికలు జరగవచ్చునని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం నాడు గట్టిగా చెప్పారు. అందుకనే భారతీయ జనతా పార్టీ తమ నాయకుల దేశ వ్యాప్త పర్యటనల కోసం అవకాశం ఉన్న చోటల్లా హెలీకాప్టర్లను ఇప్పటికే బుక్ చేసుకుందని... ఇది ముందస్తు ఎన్నికలకు ఒక సంకేతమని అవిడ అన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడం తోపాటు, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురౌతున్న నేపథ్యంలో ప్రజావ్యతిరేకతను కొంత మేరకు తగ్గించుకోవడానికి లోక్ సభకు అనుకున్నదానికంటే ముందుగానే ఎన్నికలు జరిపించాలని బీజేపీ నాయకత్వం ఆలోచిస్తున్నట్లుగా గత కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. ఒకదశలో... దేశవ్యాప్తంగా లోక్ సభకు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిపించే ఆలోచనను కూడా బీజేపీ నాయకత్వం చేసినట్లు రాజకీయ వర్గాల భోగట్టా. అయితే... ప్రస్తుత పరిస్థితుల్లో జమిలి ఎన్నికలకు అవకాశం లేదని కేంద్రమే స్పష్టం చేసింది.

దేశస్థాయిలో ఇటీవల 24 ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడిగా 'ఇండియా' కూటమిగా ఏర్పడటం బీజేపీని కొంతమేరకు కలవరపరిచింది. ముఖ్యంగా... ప్రతిపక్ష కూటమి 'ఇండియా' పేరు పెట్టుకోవడం బీజేపీని కొంత ఇబ్బంది పెట్టింది. ఈ కారణంగా బీజేపీ నాయకులు ఆ పేరు పెట్టుకోవడంపై పలు విమర్శలు కూడా చేశారు. ఈ ప్రతిపక్ష కూటమి బలపడక ముందే ముందస్తు ఎన్నికలు జరిపితే వచ్చే లాభనష్టాలను బీజేపీ నాయకత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఇటీవల కొన్ని జాతీయ వార్తా సంస్థలు చేపట్టిన ప్రజాభిప్రాయ సర్వేల్లో... వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు కొంతమేరకు బలం పుంజుకునే అవకాశం ఉన్నా... ప్రధానమంత్రి మోది పట్ల ప్రజల విశ్వసం పెద్దగా తగ్గలేదని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని కూటమి విజయం సాధించి మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశాయి.

ఈ సంవత్సరాంతంలో తెలంగాణతో పాటు, మధ్యప్రదేశ్, ఛతీస్ ఘడ్, రాజస్థాన్, మిజోరామ్ శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కూడా అ ఎన్నికలతో పాటే రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిపించే ఆలోచన చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఎక్కువగా తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితమైన జగన్ రెడ్డి రానున్న రెండు మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని అ పార్టీ వర్గాలు తెలిపాయి.

రాష్ట్ర శాసనసభకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని, ఆదిశలో క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం కావాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటికే పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. చంద్రబాబు తరచు పర్యటనలు, నిరంతర లోకేష్ యువగళం యాత్ర, క్షేత్రస్థాయిలో పార్టీ నేతల పర్యటనలు, పలు పార్టీ కార్యక్రమాలతో టీడీపీ తన ఎన్నికల సంసిద్ధతను ఇప్పటికే తెలియజేసింది.

మొత్తంగా... వచ్చే సంవత్సరం మార్చి, ఏప్రిల్‌లో జరగాల్సిన లోక్‌సభ ఎన్నికలు ముందుకు జరగవచ్చునన్న చర్చ బలం పుంజుకుంటోంది. మంగళవారం నాడు మండిపోతున్న వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం సిలెండర్ కు రూ.200 తగ్గించడాన్ని కూడా రాజకీయ పరిశీలకులు ఈ కోణం నుంచే చూస్తున్నారు.

ప్రతిపక్ష కూటమి 'ఇండియా' ఏర్పాటైన తరువాత ఇప్పటి వరకు రెండు సమావేశాలు జరిగాయని... కొద్ది రోజుల్లో మూడో సమావేశం ముంబాయిలో జరగనుండగా... భయపడిన మోదీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను తగ్గించిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు.

## ఆత్మీయతకు ప్రతిరూపం హరికృష్ణ: చంద్రబాబు

అమరావతి: నిండైన ఆత్మీయతకు, ఆత్మాభిమానానికి ప్రతి రూపం నందమూరి హరికృష్ణ అని టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడు అన్నారు. దివంగత హరికృష్ణ వర్ధంతి సంద ర్భంగా ఆయనకు చంద్రబాబు ఎక్స్(గతంలో ట్విట్టర్)లో నివాళు లర్పించారు. తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా,శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు, పార్టీకి ఆయన చేసి న సేవలు చిరస్మరణీయం. ఆత్మీయుడు హరికృష్ణ వర్ధంతి సంద ర్భంగా అయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

## మా హరి మావయ్య! నిబద్ధతకు నిలువెత్తు రూపం: లోకేష్

దివంగత టీడీపీ నేత హరికృష్ణ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ నివాళులర్పిం చారు. తన మామయ్య హరికృష్ణతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా యువనేత గుర్తుచేసుకున్నారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... మా హరి మావయ్య! నిబద్ధతకు నిలువెత్తు రూపం. దూకుడు ఆయన నైజం, కోపం తాత్కాలికం, ప్రేమ శాశ్వతం. మేనల్లుడిగా అయన ఆత్మీయత పొందడం నా అదృష్టం. తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా చేపట్టిన పదవులకే వన్నె తెచ్చిన నందమూరి హరికృష్ణ లేని లోటు ఎవరూ తీర్చలేనిది. హరిమావయ్య వర్ధంతి సంద ర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను అని లోకేశ్ ట్వీట్ చేశారు.

## హరికృష్ణకు అచ్చెన్నాయుడు నివాళులు



అమరావతి: మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు దివంగత నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనకు నివాళి అర్పించారు. విజయవాడలోని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నివాసంలో హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడుతో పాటు మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా అంశంపైనే

# బీజేపీతో విభేదించా

### టీడీపీ జాతీయభావంతో ఉండే పార్టీ: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

మోదీ వయసు గురించి మాట్లాడే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? ఏపీ, తమి ళనాడులో కాంగ్రెస్ పుంజుకునే అవకాశం లేదు. దక్షిణాదిలో కేరళ, తెలంగాణ, కర్ణా టకలోనే కాంగ్రెస్ ఉంది. ప్రత్యేక హెూదా కోసమే ఎన్డీయే నుంచి బయటకు వచ్చా. ప్రత్యేక హెూదా అనేది సెంటిమెంట్ అం శం. జగన్ విధానాలతో ప్రస్తుతం అభివృద్ధి లో తెలంగాణకి, ఏపీకి పొంతన లేకుండా పోయింది. ఏపీని జగన్ నాశనం చేశారు. మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. పోలవరం నిర్మాణం ఆగిపోయింది. వైసీపీ అవినీతి, అక్రమాల ను ఎండగడుతున్నందుకే కేసులు పెడుతు న్నారు. నాపైనా భౌతిక దాడులు చేస్తున్నా రు. రాష్ట్రానికి ఉన్న పెద్ద సమస్య జగనే - రాష్ట్రం బాగుపడాలంటే జగన్‌ను గద్దెదిం చాలి. జగన్ సొంత బాబాయ్‌ని చంపి నాపై నిందలు మోపారు. టీడీపీ గేట్లు ఓపెన్ చేస్తే.. వైకాపా విలీనం అయి పోతుంది. మేం గేట్లు ఓపెన్ చేస్తే వైకాపా.. తెదేపాగా మారుతుందని చంద్ర బాబు స్పష్టం చేశారు. విభజన గాయాల కంటే దారుణంగా జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**తెలంగాణలో ఒంటరిగానే పోటీ**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పోటీ, పొత్తు లపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టీడీపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ పొత్తులపై చర్చిం చేందుకు సమయం మించి పోయిందని చెప్పారు. తెలంగాణలో ఎన్నిస్థానాల్లో, ఏయే స్థానాల్లో పోటీ చేయాలనే విషయా న్ని కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. తెలం గాణ పార్టీ అధ్యక్షుడు కాసాని అన్ని స్థానా ల్లో పోటీ చేయాలని కోరుతున్నారు. గెలిచే స్థానాలపై దృష్టి సారించాలని చెప్పా. షెడ్యూల్‌కు ముందే టీడీపీ అభ్యర్థులను ప్రకటిస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో అవసరాలను బట్టి పొత్తులు ఉంటాయని చంద్రబాబు చెప్పారు. మరోవైపు ఏపీలో టీడీపీ, జన సేనలు కలిసి పోటీ చేసే సంకేతాలు కనిపి స్తున్నాయి. ఈ కూటమిలో బీజేపీ కూడా ఉంటుందనే ప్రచారం జరుగుతున్నప్ప టికీ... ఆ పార్టీ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు.

# వంట మంటకు ఊరట

- సిలిండర్ ధర రూ.200 తగ్గింపు
- వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్రం శుభవార్త



న్యూఢిల్లీ: వంట గ్యాస్ వినియోగ దారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. గృహోపయోగ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.200 చొప్పున తగ్గించింది. మరికొ న్ని నెలల్లో ఐదు రాష్ట్రాల.. తెలంగాణ, మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజో రం... అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న వేళ ఈనిర్ణయం తీసుకోవడం గమనా ర్హం. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్లో ఈ నిర్ణయం తీసుకున్నా రు. తగ్గించిన ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. రక్షాబంధన్ పర్వ దినాన్ని పురస్కరించుకుని ఈ రాయితీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.దీం తో 33కోట్ల మంది వినియోగదారులకు లబ్ధి చేకూరనుందని మంత్రి చెప్పారు. ఇంట్లో వినియోగించే వంట గ్యాస్ సిలిం డర్ ధర ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో రూ.1103గా ఉంది. తగ్గించిన తర్వాత రూ.903కి తగ్గనుంది. ఉజ్వల పథకం కింద వంట గ్యాస్ పొందిన వారికి ఇప్ప టికే సబ్సిడీకింద రూ.200 ఇస్తుండగా.. తగ్గింపుతో వారికి రూ.400మేర ప్రయో జనం చేకూరనుంది. అంటే వారికి గ్యాస్ సిలిండర్ రూ.703కే లభించనుంది. అలాగే, ఉజ్వల పథకం కింద కొత్తగా మరో 75లక్షల కొత్త వంట గ్యాస్ కనెక్ష న్లు ఇవ్వనున్నట్లు మంత్రి ఈ సందర్భం గా తెలిపారు. 2016లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రధాని నరేం ద్రమోదీ ప్రారంభించారు. కొత్తగా ఇవ్వ నున్న కనెక్షన్లతో కలిపితే ఈ లబ్ధిదారుల సంఖ్య 10.35కోట్లకు చేరనుంది. కమ ర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను పలు మార్లు సవరించిన ఆయిల్ కంపెనీలు.. గృహ అవసరాలకు వినియోగించే సిలిం డర్ ధరను మాత్రం స్థిరంగా ఉంచాయి. చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో ఒక్కో సిలిండర్ పై రూ.50 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. రాబోయేదంతా ఎన్నికల సీజన్ కావడం, చుక్కలనంటు తున్న నిత్యావసరాల ధరల వ్యవహారం ఎన్నికల అంశం కానుండటంతో కేంద్రం ఎల్‌పీజీ ధరల తగ్గింపు నిర్ణయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్టు చెబుతున్నారు. టమోటా ధరలు ఇప్పటికీ వార్తల్లో నిలు స్తుండగా, రాబోయే రోజుల్లో ఉల్లిగడ్డల ధరలు టమోటా ధరలను మించిపోను న్నాయని బలంగా వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ధరలపై అదుపునకు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ధరలు తగ్గలేదనే అభిప్రాయం కూడా వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది.






## పోలవరం నియోజకవర్గంలో

# ఉత్సాహంగా యువగళం

### గిరిజన గ్రామాల్లో యువనేతకు బ్రహ్మరథం పట్టిన జనం

### నేడు జంగారెడ్డిగూడెం బహిరంగసభలో లోకేష్ ప్రసంగం




పోలవరం: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర పోలవరం అసెంబ్లీ నియోజకర్గంలో ఉత్సాహంగా సాగింది. 198వరోజు యువగళం పాదయాత్ర చింతలపూడి నియోజకవర్గం తీగలవంచ నుంచి ప్రారంభమై టి.నర్సాపురం శివార్లలో పోలవరంలోకి ప్రవేశించింది. దారిపొడవునా గిరిజన గ్రామాల్లో యువనేతకు ఘనస్వాగతం లభించింది. అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారు. తోబుట్టువు మాదిరిగా హారతులిస్తూ యువనేతను ఆశీర్వదించారు. వేలాదిమంది ప్రజలు యువగళానికి సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలను అదుపులోకి తెచ్చి ఉపశమనం కలిగిస్తుందని భరోసా ఇచ్చారు. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. తీగలవంచనుంచి ప్రారంభమైన పాదయాత్ర పోలవరం నియోజకవర్గం టి.నర్సాపురం, గురవాయిగూడెం, ఏపిగుంట, శ్రీరామవరం, తిరుమలదేవిపేట, వెంకటాపురం మీదుగా బొర్రంపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 198వరోజు యువనేత లోకేష్ 22.5 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2669.2 కి.మీ.ల మేర పూర్తయింది. బుధవారం సాయంత్రం చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గం జంగారెడ్డిగూడెంలో నిర్వహించే బహిరంగసభలో లోకేష్ ప్రసంగిస్తారు.





# మోసానికి మానవరూపం జగన్మోహన్ రెడ్డి!

- పోలవరం పూర్తిచేసేది చంద్రబాబే...
- నిర్వాసితులకు న్యాయం చేసేది టీడీపీనే!
- 2017 సర్వేప్రకారం పరిహారం చెల్లిస్తాం
- గతంలో ప్రకటించిన ప్యాకేజికి కట్టుబడి ఉన్నాం
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం సిద్ధం
- పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో లోకేష్




పోలవరం: అంధ్ర రాష్ట్రానికి వరమైన పోలవరం పూర్తి చేసేది చంద్రబాబే, నిర్వాసితులకు న్యాయం చేసేది టీడీపీ ప్రభుత్వమేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గం శ్రీరామవరం మధ్యాహ్న భోజన విడిది కేంద్రం వద్ద పోలవరం నిర్వాసితులతో నిర్వహించిన ముఖాముఖిలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ...పోలవరానికి శాపం జగన్, చంద్ర బాబు హయాంలో 72 శాతం పను లు పూర్తిచేశారు. 1.15 లక్షల ప్యాకేజిని 6.36లక్షలకు పెంచింది చంద్ర బాబు. 4వేలకోట్లు నిర్వాసితులకు ప్యాకేజ్, పునరావాసం కోసం ఖర్చు చేసింది చంద్ర బాబు. కేంద్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రాజెక్టు లు ముందుకు సాగడం లేదని కేంద్రాన్ని ఒప్పించి పనులు వేగవంతం చేసింది చంద్రబాబు. మీరు పాలిచ్చే ఆవుని వద్దను కొని తన్నే దున్నపోతు ని తెచ్చుకున్నారు. మోసానికి మానవ రూపం జగన్.ముందు 19లక్షల ప్యాకేజ్ అన్నాడు, ఆ తరువాత 10 లక్షలు అన్నాడు, వైఎస్ హయాంలో జరిగిన భూసేకరణకి అదనంగా 5 లక్షలు ఇస్తానని అన్నాడు. ఇప్పుడు నా చేతుల్లో ఏమీ లేదు కేంద్రం బటన్ నొక్కితేనే నిర్వాసితులకు డబ్బులు అంటున్నాడు. జగన్ పనైపోయింది... పోలవరం నిర్వాసితులకు ఒక్క రూపాయి ఇవ్వడు, ఇళ్లు కట్టడు. ఈ మధ్య ఐ ప్యాక్ వాళ్ళు జగన్ కి సర్వే రిపోర్ట్ ఇచ్చారు. ఆ రిపోర్ట్ ప్రకా రం మరో ఆరు నెలలు పోతే సింగిల్ డిజిట్ అని చెప్పారు. అందుకే జగన్ ముందస్తు ఎన్నికలకి వెళ్ళబోతున్నాడు అని సమాచారం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధం.

### నాలుగేళ్లలో పూర్తిచేసింది 4శాతమే!

జగన్ నాలుగేళ్లలో కేవలం 4 శాతం పనులు పూర్తి చేసాడు. జగన్ రివర్స్ టెండర్ విధానం వలన పోలవరం ప్రాజెక్టు సంక్షోభంలో పడింది. డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా దెబ్బతిన్నాయి. నిర్వాసితులకు జగన్ ఒక్క ఇల్లూ కట్టలేదు... ఒక్కరికీ పూర్తిగా ప్యాకేజ్ అమలు చెయ్యలేదు. ఇచ్చిన హామీలు అన్ని మర్చిపోయి పోలవరం నిర్వాసితులను మోసం చేసాడు. బుల్లెట్ దిగుతుంది అన్న మంత్రి కి బుల్లెట్ దిగింది. ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తి అవుతుంది అని ఇప్పుడున్న మంత్రి ని అడిగితే అరగంట అంటున్నాడు.

### గత ప్యాకేజికి కట్టుబడి ఉన్నాం!

టీడీపీ గతంలో ప్రకటించిన ప్యాకేజ్ కి కట్టుబడి ఉన్నాం. టీడీపీ అధికారంలోకి రావడం, పోలవరం పూర్తి చేసేది ఖాయం. జగన్ పాలనలో పోలవరం ప్రమాదం లో పడింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన నష్టంపై అధ్యయనం చేసి ప్రాజెక్టు వేగంగా పూర్తి చేస్తాం. అధ్యయనం తరువాత ఎప్పటి లోగా పూర్తి చేస్తాం అనేది చెబుతాం. 45.72 మీటర్ల ఎత్తులో పోలవరం ప్రాజెక్టు నిర్మించాలి అనేది టీడీపీ నిర్ణయం. జగన్ ఎత్తు తగ్గించి రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు అన్యాయం చెయ్యాలని చూస్తున్నాడు. నిర్వాసితులకు ప్యాకేజ్ తో పాటు అన్ని సౌకర్యాలతో కాలనీలు ఏర్పాటు చేస్తాం.

### జగన్ ది మురికికాల్వ రేంజ్

చంద్రబాబుది పోలవరం రేంజ్... జగన్ ది మురికి కాలువ రేంజ్. ఆర్ అండ్ అర్ ప్యాకేజ్ కింద ఇచ్చే డబ్బులు కూడా వైసీపీ వాళ్లు కొట్టేశారు. దొంగ కాగితాలు సృష్టించి నిర్వాసితులకు రావాల్సిన వందల కోట్లు వైసీపీ నేతలు కొట్టేశారు. ఆనాటి ప్యాకేజ్ కి కట్టుబడి ఉన్నాం. అధికారంలోకి వచ్చిన తరువాత మెరుగైన ప్యాకేజ్ ఇచ్చే వెసులుబాటు ఉంటే ఖచ్చితంగా అందజేస్తాం. 2017 లో జరిగిన సర్వే కి టీడీపీ కట్టుబడి ఉంది. దానిని అధారంగా తీసుకునే ప్యాకేజ్ అందిస్తాం. టీడీపీ హయాంలో ప్రాజెక్టు ఖర్చు పెరిగింది అని జగన్ అసత్య ప్రచారం చేసాడు. ఆ రోజు పెరిగింది ప్రాజెక్ట్ వ్యయం కాదు. భూమి ఇచ్చిన గిరిజనులు, గిరిజనేతరులకు మెరుగైన ప్యాకేజ్ ఇవ్వాలి అనుకున్నాం. అందుకే ప్రాజెక్ట్ వ్యయం పెరిగింది.

### కేసులకోసమే జగన్ ఢిల్లీకి!

జగన్ కేసుల విషయం లో తప్ప పోలవరం విషయం లో ఒక్క సారి కూడా ఢిల్లీ వెళ్లలేదు. అవినీతి కోసం జగన్ ప్రభుత్వం రీసర్వే చేసింది. నిర్వాసితుల డబ్బు తిన్న వైసీపీ నేతల పై విచారణ చేసి డబ్బు కక్కిస్తాం. జగన్ మైతోమేనియా సింట్రోమ్ తో బాధపడుతున్నాడు. అబద్దాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. నాకు పేపర్ , టీవీ లేదు అంటాడు, డబ్బులు లేవు అంటాడు. లక్ష కోట్ల ఆస్తి ఉంది, సొంత ఛానెల్, పేపర్ ఉన్నాయి, లక్ష రూపాయల చెప్పులు వేసుకుంటాడు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ నీళ్లు తాగుతాడు. గోదావరి వరదలు వచ్చినప్పుడు కనీసం బూటుకి మట్టి కూడా అంటకుండా పర్యటించాడు. వరద లో చిక్కుకున్న వారికి కనీస సాయం అందలేదు.

### విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం

చంద్రబాబు విజనరీ... జగన్ ప్రిజనరీ. టీడీపీ హయాంలో 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. జగన్ ఏపి ని గంజాయి క్యాపిటల్ గా మార్చేశాడు. జగన్ ఏపి ని అంధకారప్రదేశ్ గా మార్చేశాడు. కరెంట్ ఇవ్వడు... కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశాడు. వందల్లో వచ్చే బిల్లు వేలల్లో వస్తుంది. మీరు కాల్చే ప్రతి యూనిట్ విద్యుత్ లో జగన్ కి వాటా వెళ్తుంది. 16 నెలలు జైల్లో ఉన్న వాడి మాట వినొద్దు అని చెప్పినా జగన్ ని చూసి జాలిపడి ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు జగన్ బాదుడే బాదుడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ కోతలు ఉండవు, పెంచిన విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గిస్తాం.

### నోటికొచ్చిన హామీలు ఇవ్వను!

జగన్ లా లోకేష్ నోటికొచ్చిన హామీ ఇవ్వడు... జగన్ లా పరదాలు కట్టుకొని తిరగాలి అనే కోరిక నాకు లేదు. అబద్దాలు, మాయమాటలు చెప్పడం సులభం. కానీ ఇచ్చిన మాటపై నిల బడటం చాలా కష్టం. కేంద్రం చెయ్యక పోతే రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అన్న జగన్ ఇప్పుడు మాట మార్చాడు... మడమ తిప్పాడు. గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం.

పోలవరం ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ... పోలవరానికి జగన్ ప్రభుత్వం చేసింది ఏమి లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తాం అన్నారు.

### పోలవరం నిర్వాసితులు మాట్లాడుతూ....

జగన్ 19 లక్షల ప్యాకేజ్ అని ఒక సారి, 10 లక్షల ప్యాకేజ్ అని ఒక సారి చెప్పి మోసం చేసాడు. ఇప్పుడు గతంలో ఇచ్చిన 6.36 లక్షలు కూడా ఇవ్వడం లేదు. పోలవరానికి జగన్ గ్రహణం లా పట్టాడు. నిర్వాసితులను ముంచి ఆయన హ్యాపీగా పడుకున్నాడు. వరదలు వచ్చినప్పుడు తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నాం. ప్రభుత్వం కనీసం మమ్మలని పట్టించుకోవడం లేదు. నిర్వాసితులు బ్రతకడానికి ఇతర ప్రాంతాలకు వెళితే స్థానికులు కాదని జగన్ ప్రభుత్వం అంటుంది. రీసర్వే పేరుతో మేము తీవ్రంగా నష్టపోతున్నాం.









### రీసర్వే పేరుతో వేధింపులు

2017 లో ఒక సారి సర్వే అయినా మరోసారి సర్వే అంటూ జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. ఊర్లు ఖాళీ చేయించి జగన్ ప్రభుత్వం మాకు ఎటువంటి సాయం అందించలేదు. జగన్ వలన ఏమి కాదు అని తేలిపోయింది. 2017 కట్ ఆఫ్ డేట్ పెట్టి అప్పటికి 18 ఏళ్లు ఉన్నవారికి ప్యాకేజ్ కి అర్హులుగా టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. జగన్ వచ్చిన తరువాత ప్యాకేజ్ ఇవ్వకుండా తాత్సారం చేస్తోంది. వైఎస్ హయాంలో భూములు ఇచ్చిన వారికి అదనంగా 5 లక్షలు ఇస్తానని జగన్ మోసం చేశాడు. బాబు గారిని నమ్మి 7 మండలాలు ఏపి లో కలవడానికి ఒప్పుకున్నాం. జగన్ ప్రభుత్వం కనీసం మమ్మల్ని మనుషుల్లా కూడా చూడటం లేదు. ముంపు ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.









## అధ్వాన్నంగా రహదారి: తీగలవంచ గ్రామస్తులు

చింతలపూడి నియోజకవర్గం తీగలవంచ గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చింతలపూడి నుండి టీ.నర్సాపురం మండల కేంద్రం వరకు రహదారి అస్తవ్యస్తంగా ఉంది. డబుల్ రోడ్డుగా విస్తరించాలి. చింతలపూడి నుండి యర్రగుంటపల్లి రోడ్డు మధ్యలో రేచర్ల గ్రామంలో చెరువును తలపిస్తోంది. మరమ్మతులు చేపట్టాలి. పామాయిల్ రైతులకు పెట్టుబడి పెరిగింది, మార్కెట్ సరిగా లేకపోవడంతో సరైన ధరలేదు, గిట్టుబాటు ధర కల్పించాలి. తీగలవంచ గ్రామంలో ఉన్న కరెంటులైన్లు 40సంవత్సరాల క్రితం ఏర్పాటుచేశారు, తమ గ్రామంలోని విద్యుత్ లైన్లను మార్చి కొత్తవి ఏర్పాటుచేయాలి. కోకో రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారు, రైతుల సౌకర్యార్థం కోకో బోర్డు ఏర్పాటుచేసి గిట్టుబాటు ధర కల్పించాలి.

### రోడ్లను పునర్నిర్మిస్తాం

జగన్మోహన్ రెడ్డి దివాలాకోరు పాలనలో రోడ్లపై తట్టిమట్టిపోసే దిక్కులేకపోవడంతో గ్రామీణ రహదార్లు చెరువులను తలపిస్తున్నాయి. కాంట్రాక్టర్లకు 1.30లక్షల కోట్ల బిల్లులు బకాయిపెట్టడంతో జగన్ ముఖం చూసి పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. టీడీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. అధికారంలోకి రాగానే చింతలపూడి-టినర్సాపురం, రేచర్ల రోడ్లను పునర్నిర్మిస్తాం. పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటాం. గిరిజన కార్పొరేషన్ ద్వారా కోకో పంటను కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తాం.

## ఇళ్లలోకి వరద నీరు: టి.నర్సాపురం గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం టీ.నర్సాపురం గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. వర్షాకాలంలో వర్షం నీరు, ఎగువున ఉన్న గండిచెరువు తెగిపోవడం వల్ల టీ.నర్సాపురంలో ఉన్న సుమారు 300 ఇళ్లలోకి వరదనీరు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పంచాయతీ పరిధిలోని ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీని పట్టించుకోకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. టీ.నర్సాపురం నుండి బంధంచెర్ల వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పెడుతున్నారు. బంధంచర్ల వెళ్లే రోడ్డు చిన్నదిగా ఉంది..డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి. పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి. అసైన్డ్ బూములను జిరాయితీ భూమిగా పరిగణలోకి తీసుకోవాలి.

### గండిచెరువు కట్టకు మరమ్మతులు చేపడతాం

టీడీపీ హయాంలో నీరు - చెట్టు ద్వారా చెరువుల మరమ్మతులు చేపట్టి ఆనకట్టలు పటిష్టం చేసేవాళ్లం..కానీ ఈ ప్రభుత్వం కనీసం చెరువుల్లో పూడిక కూడా తీయడం లేదు. టీడీపీ రాగానే గండిచెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి వర్షపు నీటిని ఇళ్లలోకి రాకుండా చేస్తాం. డ్రైనేజీ సమస్యను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తాం. టీ.నర్సాపురంలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు దారుణంగా ఉన్నాయి. రహదారులు సరిగా లేకపోవడం వల్లకూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్లకు 1.30 లక్షల కోట్లు బిల్లులు పెండింగులో పెట్టడంతో పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. టీడీపీ అధికారంలోకి రాగానే టి.నర్సాపురం - బంధంచర్ల మధ్య కొత్త రోడ్డు నిర్మాణం చేపడతాం. అర్హులైన పేదవాళ్లకు టీడీపీ రాగానే పక్కాఇళ్లు నిర్మిస్తాం. ఎన్నో ఏళ్లుగా అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నవారికి హక్కులు కల్పిస్తాం.

## తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలి: తిరుమలదేవిపేట గ్రామస్తులు

పోలవరం అసెంబ్లీ నియోజకర్గం తిరుమలదేవిపేట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు నివసించే ప్రాంతంలో డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి. ఎన్టీఆర్ బీసీ కాలనీలో తాగునీటి సమస్య ఉంది, వాటర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలి. ఎస్టీలు ఎక్కువగా నివసించే మల్లప్పగూడెం, సాలిగూడెం, అబ్దుల్లాపురం ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలి. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. ఎస్సీ ఏరియాలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి బోర్లు వేయించాలి. ఎస్టీ ఏరియాలో ఉన్న ఇళ్లులేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

### ప్రతిఇంటికీ కుళాయి అందజేసి, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం ఖర్చుచేయాల్సిన సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి వారికి తీరని ద్రోహం చేశాడు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ విస్తరణ సమయంలో రైతులను రెచ్చగొట్టిన జగన్, అధికారంలోకి వచ్చాక వారికి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీలు నివసించే ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలతోపాటు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ప్రతిఇంటికీ కుళాయి అందజేసి, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి అధునాతన టెక్నాలజీతో పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.

## నిమ్మరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి: ఏపిగుంట గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం ఏపిగుంట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ ధరలు పడిపోయినపుడు నిమ్మరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, నష్టనివారణకు కోల్డ్ స్టోరేజిల నిర్మాణం చేపట్టాలి. గత టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీలకు ఇళ్లపట్టాలు ఇచ్చారు, ఈ ప్రభుత్వం వచ్చాక ఇళ్లు మంజూరు చేయలేదు. పామాయిల్, నిమ్మరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. గ్రామంలో నిలచిపోయిన డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి.

### నిమ్మరైతులకు కోల్డ్ స్టోరేజిలు నిర్మిస్తాం

రాష్ట్రంలో వ్యసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా అన్నివర్గాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో రాష్ట్రరైతుల సగటు అప్పు రూ.75వేలు ఉంటే, ఇప్పుడు రూ.2.45లక్షలకు చేరుకుంది. దేశం మొత్తమ్మీద ఏపీ రైతులు అప్పుల్లో మొదటిస్థానంలో ఉన్నారు. అధికారంలోకి వచ్చాక నిమ్మరైతులకు కోల్డ్ స్టోరేజిలు నిర్మిస్తాం. పామాయిల్, నిమ్మరైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటాం. ఇల్లు లేని ప్రతి పేదవాడికి అధునాతన టెక్నాలజీతో పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.

## బజ్జీల దుకాణదారుతో మాటామంతీ!

పోలవరం నియోజకవర్గం బొర్రంపాలెంలో పాదయాత్ర సందర్భంగా బజ్జీల దుకాణం నిర్వహిస్తున్న గొడుగు లక్ష్మిఅనే మహిళతో లోకేష్ కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా లక్ష్మీ తమ కష్టాలను చెబుతూ టీడీపీ హయాంలో తనకు ఇల్లు మంజూరైంది, ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. గ్యాస్, కరెంటుబిల్లు, నిత్యవసర వస్తువుల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. చాలీచాలని ఆదాయంతో బతుకుబండి లాగడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తంచేసింది.

### నారా లోకేష్ స్పందిస్తూ...

మీలాంటి మహిళల కోసమే చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కార్యక్రమంలో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలున్నా ఒక్కొక్కరికీ 15వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతోపాటు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి అన్నివర్గాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తాం. లక్ష్మి ఇంటితో సహా పేదల పక్కా ఇళ్లకు సంబంధించి బకాయిలన్నీ చెల్లిస్తాం. మీకోసం పనిచేసే చంద్రబాబునాయుడు సిఎం చేసేందుకు మీవంతు సహకారం అందించండి.



## అర్థంతరంగా నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణం: బొర్రంపాలెం ప్రజలు

పోలవరం నియోజకవర్గం బొర్రంపాలెం గ్రామప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బొర్రంపాడు, వెలగపాడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యసేవలందించేందుకు 1.49కోట్లతో చేపట్టిన 10 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ అర్థంతరంగా నిలిపివేశారు. మీరు అధికారంలోకి వచ్చాక హాస్పటల్ నిర్మాణం పూర్తిచేయాలి. బొర్రంపాలెం నుండి సూరంపూడి గ్రామానికి అర్ అండ్ బి రహదారి నిర్మాణం చేపట్టాలి. ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాలు, వాటర్ ట్యాంక్, డ్రైనేజిల నిర్మాణం చేపట్టాలి. ముస్లింలకు షాదీఖానా, ఖబరిస్థాన్ లు ఏర్పాటుచేయాలి. ఇల్లులేని పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి. బొర్రంపాలెం చుట్టుపక్కల ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కరాటం కృష్ణమూర్తి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ నుండి రైతులకు నీరందించేలా చర్యలు చేపట్టాలి. శ్మశాన వాటికలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. వర్షంపడితే బొర్రంపాలెం మెయిన్ రోడ్డులో నీరు చేరుతున్నందున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిమిత్తం తీసుకున్న భూములకు గతంలో రైతులకు తక్కువ పేమెంట్ ఇచ్చారు. దీనిపై రైతులు కోర్టును ఆశ్రయించినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. రైతులకు న్యాయం చేయాలి.

### బొర్రంపాలెం వైద్యశాల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లో కనీసం సూదులు, దూది వంటివి కూడా లేకుండా చేసి పేదల ప్రాణాలతో చెలగాటమాటమాడుతున్నారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కరోనా సమయంలో ఆక్సిజన్ అందక వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బొర్రంపాలెం వైద్యశాల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. కరాటం కృష్ణమూర్తి ఎత్తిపోతల పథకం ద్వారా బొర్రంపాలెం, పరిసర గ్రామాలకు రైతులకు నీళ్లందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, శ్మశానవాటికల వంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం. న్యాయపరమైన చిక్కులను తొలగించి, హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం.

## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: వెంకటాపురం గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం వెంకటాపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. గ్రామపరిధిలో నిరుపేదల స్వాధీనంలో ఉన్న డీ.పట్టా భూమిపై హక్కులు కల్పించాలి. శ్మశానవాటికకు స్థలం కేటాయించి, సౌకర్యాలు కల్పించాలి. గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలి. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నాం, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి. మా గ్రామంలో ఇళు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి. గ్రీన్ ఫీల్డ్ హైవేను అనుసంధానం చేస్తూ సబ్ లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

### నిర్వాసితులకు పరిహారం అందజేసి, రెండేళ్లలో చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేస్తాం

జగన్మోన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కొత్తప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోగా, నిర్వహణచేతగాక ఉన్న ప్రాజెక్టులను కూడా పాడుబెడుతున్నాడు. పశ్చిమగోదావరి, కృష్ణా మెట్టప్రాంతాల్లో 33మండలాల్లో 4.8లక్షల ఎకరాలకు తాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నిర్వాసితులకు పరిహారం అందజేసి, రెండేళ్లలో చింతలపూడి ఎత్తిపోతల పనులు పూర్తిచేస్తాం. వెంకటాపురం గ్రామంలో కమ్యూనిటీ హాలు, శ్మశాన వాటికలకు స్థలం కేటాయిస్తాం. ఇల్లు లేని ప్రతిపేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి అనుసంధాన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

# విజ్ఞత లేని విద్యా విధానం

ఉట్టి కెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లుగా ఉంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా విధానం. విద్యా వ్యవస్థలో అత్యంత కీలకమైనది, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బలమైన పునాది వేసేది పాఠశాల విద్య. అటువంటి పాఠశాల విద్యపై వైకాపా ప్రభుత్వం ఏటాదికో ప్రయోగం చేస్తోంది. మాతృ భాషకు ప్రాధాన్యతనిస్తూ, త్రిభాషా సూత్రం అమలు చేస్తూ, పిల్లలకు వివిధ భాషలను పునాది స్థాయి నుండే తప్పనిసరిగా నేర్పించాలని, నిర్బంధంగా ఎలాంటి భాషా రుద్ద కూడదని జాతీయ విద్యా విధానం 2020 సూచించింది. విద్యార్థు లందరూ తమ పాఠశాలలో మూడు భాషలను నేర్చుకోవాలని, మూ డు భాష ల్లో కనీసం రెండైనా భారతీయ భాషలై ఉండాలని సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ విద్య, ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఆంగ్ల మాధ్యమం (ఆప్షనల్) చంద్రబాబు గతంలోనే ప్రవే శపెట్టారు. ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదుగుతున్న సమాజాలన్నీ వాటి మాతృ భాషలోనే విద్యా బోధనను కొనసాగిస్తున్నాయి. జపాన్, చైనా, జర్మనీ వంటి దేశాలు తమ మాతృభాషలోనే విద్యను బోధిస్తూ అన్ని రంగాల్లో అగ్రస్థాయికి చేరుకోగలుగు తున్నారన్న సత్యాన్ని విస్మరించి, జాతీయ విద్యా విధానం స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకంగా మరియు ప్రపంచ బ్యాంకు షరతులకు అనుకూలంగా ప్రస్తుతం రాష్ట్రంలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఆంగ్లంలో బోధనను తప్పనిసరి చేశారు, మాతృ భాషలో బోధన లేదని తేల్చేశారు.

విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని పదేపదే చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాల లను నిర్వీర్యం చేస్తున్నారు. విద్యా రంగంలో వరుసగా వచ్చిన జీఓలు 172, 117 ఆంధ్రప్రదేశ్ విద్యా రంగాన్ని మునుపెన్నడూలేని విధంగా అతలాకుతలం చేస్తున్నాయి. పాఠశాల విద్యకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం తద్విరుద్ధంగా ప్రభుత్వ రంగంలోని ప్రాథ మిక, ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయకపోగా తరగతులను తరలించడం, పాఠశాలలను విలీనం చేయడం, ఏకైక ఆంగ్ల మాధ్య మాన్ని అమలు చేయడం, ఉపాధ్యాయుల రేషనలైజేషన్ విధానాలతో పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేస్తున్నది. పాఠ్య ప్రణాళిక, బోధనా విధానాల అమలు కోసమే ఎన్ఈపి పాఠ శాల విద్యను నాలుగు స్థాయిలుగా విభజిం చాము తప్ప పాఠశాలలను భౌతికంగా విభజించాల్సిన అవసరం లేదని కేంద్ర పాఠశాల విద్యా శాఖ చెప్పినా పెడచెవిన పెట్టి రాష్ట్రంలో 37 వేల ప్రాథమిక బడుల నుండి 3,4,5 తరగతులను ప్రాథమికోన్న త, ఉన్నత పాఠశాలల్లోనుటీ ప్రాథమికోన్నత బడుల నుండి 6,7,8 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం, ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ వంటి చర్యల వలన 4234 ప్రాథమిక పాఠశాలలు ఉన్న



లింగమనేని శివరామ ప్రసాద్

త, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అయ్యాయి, దాదాపు 10వేల ప్రభుత్వ పాఠ శాలలు మూత పడ్డాయి, 9,602 ప్రాథమిక పాఠశాలలు ఏకోపా ధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని, ఇప్పటికే గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విఫలమైన 3-10 తరగతుల వ్యవస్థను రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. 1-5 తరగతుల విద్యార్థి సామర్థ్యాలు, 6-10 తరగతుల సామర్థ్యాలు వేరువేరుగా వుంటాయి. ప్లే స్కూల్‌గా వున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,2 తరగతుల పిల్లలకు చదువు నేర్పగలరా? 8వ తరగతి లోపు మాతృభాషలో విద్య నేర్పాలనే ఎన్ఇపి 2020 విధానాన్ని ఎందుకు పాటించలేదు అనేవి అంతుచిక్కని ప్రశ్నలు.

నాణ్యమైన విద్య అందాలంటే తరగతికి ఒక టీచరు ఉండాలనే అంశాన్ని విస్మరించి, సంస్కరణల పేరుతో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని (పిటీఆర్) పెంచింది ప్రభుత్వం. 1-8 తరగతుల వరకు ఆంగ్ల మాధ్యమం ఒక్కటే అమలు చేసి తెలుగు మాధ్యమం ఉపాధ్యాయులను మిగులుగా తేల్చి వారిని సర్దుబాటు చేసారు. మూడవ తరగతి నుండే సబ్జెక్ట్ టీచర్ను ఇస్తానన్న జగన్మోహన రెడ్డి వాగ్దానాన్ని గాలికి వదిలేసి 3-8 తరగతి బడుల్లో 30 మందికి ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) చొప్పున కేటాయించారు. ఉన్నత పాఠశాలల్లో విలీనం అయిన 3-5 తరగతులకు స్కూల్ అసిస్టెంట్లతో బోధన చేయిస్తున్నారు. 6-8 తరగతులుండే ప్రీ హైస్కూలులో 98 మంది కంటే తక్కువగా పిల్లలుంటే సబ్జెక్ట్ ఉపాధ్యాయులను కాకుండా ఎస్జీటీలను కేటాయించడం వలన కూడా అభ్యసన పరంగా విద్యార్థులకు నష్టం జరుగుతోంది. ఇక ఒకే వ్యక్తి మూడు తరగతులకు గణితం, సాంఘిక శాస్త్రం,సామాన్య శాస్త్రం బోధించడం సాధ్యమా? ప్రాథమిక పాఠశాలల్లో 1:30, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 53:1 ఉన్నత పాఠశాలల్లో 60:1 పిటిఆర్ ద్వారా నాణ్యమైన విద్య ఎలా అందివ్వగలదో ప్రభుత్వం చెప్పాలి. 6-8 తరగతుల్లో 53 మంది, 9,10 తరగతుల్లో 60 మంది విద్యార్థులకు ఒక సెక్షన్ అమలు చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022-23 లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించినా, పిటిఆర్ ప్రతికూలంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు 47.56 శాతం, మాధ్యమిక పాఠశాలలు 17.93 శాతంగా ప్రభుత్వం పేర్కొంటూనే 717 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని బొంకుతోంది.

విద్యా పరంగా అస్థిర నిర్ణయాలతో ప్రభుత్వం ఉపాధ్యాయులు, విద్యార్థులను ఇబ్బందుల పాలు చేస్తోంది. గతేడాది బైజూస్ సిలబస్ అంటూ హడావుడి చేశారు, తరువాత రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్.సి.ఈ.ఆర్.టీ) పర్యవేక్షణలో స్వంత కంటెంట్ తయారు చేస్తున్నాం అన్నారు, 2022-23లో రాష్ట్ర సిలబస్ బాగోలేదు సిబిఎస్ఈ కి అంతర్జాతీయ బ్రాండ్ ఉందంటూ ఎనిమిదో తరగతికి ఎన్ సి ఈ అర్ టి రూపొందించే సిబిఎస్ఈ సిలబస్ ను అమలు చేశారు. ఈఏడాది 1-7వ తరగతులతో పాటు తొమ్మిదవ తరగతికి కూడా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని షుమారు 44 వేల ప్రభుత్వ పాఠశాలలకు విడతల వారీగా సిబిఎస్ఈ ప్రణాళిక అమలు చేయాలని మొదటి విడతగా 3108 పాఠశాలలకు సిబిఎస్ఈ గుర్తింపునకు దరఖాస్తు చేస్తే వారి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న 1092 పాఠశాలలకు మాత్రమే గుర్తింపు లభించింది. మిగిలిన బడుల్లో మౌళిక సదుపాయాలు, పిటీఆర్ (35:1) సిబిఎస్ఈ ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వలన అనుమతులు రాని పరిస్థితిలో, తాజాగా విద్యాశాఖపై సమీక్షిస్తూ రాష్ట్రంలో ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) సిలబస్ అమలుపై ఈనెలలో ఒప్పందం చేసుకోవాలని జగన్మోహన రెడ్డి అధికారులను అదేశించారు. గతంలో గొప్పదైన సిబిఎస్ఈ సిలబస్ అంటే ఒక్కసారిగా ప్రభుత్వానికి విముఖత ఏర్పడడానికి కారణం ఏమిటి? ఐబి ప్రోగ్రాములను బోధించడానికి పాఠశాలలు తప్పని సరిగా ఐబి సంస్థ అనుమతి పొందాలి. ఐబి సిలబస్‌ను పూర్వ ప్రాథమిక (ఎల్‌కెజి, యుకెజి) విద్య నుండే అమలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడీ ల్లోనే బోధిస్తున్నారు. పదో తరగతి అర్హతతో నియామకమైన అంగన్వాడీ టీచర్లు ఐబి సిలబస్ ప్రమాణాలను అందుకుని బోధించలేరు. పిటిఆర్ ప్రాథమిక స్థాయిలో 30:1, ప్రాథమికోన్నత స్థాయిలో 35:1 ఉండాలన్న ఐబి నిబంధనలకు అనుగుణంగా మన పాఠశాలలు లేవు. సిబిఎస్ఈ ప్రమాణాలనే అందుకోలేని మన పాఠశాలలు ఐబి ప్రమాణాలను అందుకోగలవా అనేది ప్రశ్నార్థకమే.

గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రస్తుతం 10వ తరగతిలో సగటు ఉత్తీర్ణత 22 శాతం తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి, ఆరవ తరగతుల్లో గతేడాది కంటే షుమారు లక్ష మందికి పైగా విద్యార్థులు తగ్గారు. 2021-22 విద్యా సంవత్సరంలో 44.29 లక్షల మంది విద్యార్థులు ఉంటే ప్రస్తుతం 37.88 లక్షల మంది మాత్రమే ప్రభుత్వ బడుల్లో ఉన్నారు. అంటే ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల రెండేళ్లలో 6 లక్షల 41 వేల మంది విద్యార్థులు రివర్స్‌లో ప్రైవేటు బడులకు వెళ్లిపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశోధించేందుకు విద్యాహక్కు చట్టం, ఎన్‌సిఈఆర్‌టీ నిబంధనల మేరకు పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన బేస్ లైన్, టిఎఆర్‌ఎల్ పరీక్షలో విద్యార్థుల పఠన సామర్థ్యం తగ్గిపోతోందని రెండో తరగతి పాఠ్యాంశాన్ని ఐదవ తరగతి, ఐదవ తరగతి పాఠ్యాంశాన్ని పదో తరగతి పిల్లలు ఎక్కువమంది చదవలేక పోతున్నారని వెల్లడయ్యింది. ప్రభుత్వ బడుల్లో 6-10వ తరగతి విద్యార్థుల్లో 10 లక్షల 74 వేల 869 మంది మూడు పదాలున్న చిన్న ఆంగ్ల వాక్యాన్ని చదవలేక పోతున్నారు. విద్యా విధానంలో జగన్మోహన రెడ్డి అనుసరిస్తున్న విపరీత విధానాల దుష్ఫలితమే ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ నివేదికలో ప్రాథమిక విద్యాభ్యాసంలో ఆంధ్రప్రదేశ్ 39.2% స్కోరుతో 29 వ స్థానంలో నిలవడం. కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (2021-22)లో రాష్ట్రం 17వ స్థానంలో ఉంది. నాడు - నేడు పథకం ద్వారా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న తర్వాత కూడా పాఠశాల విద్య పనితీరు శ్రేణి సూచికలో కీలకమైన అభ్యసన ఫలితాలు, నాణ్యత డొమైన్ లో 240 పాయింట్లకు గాను కేవలం 47.8 పాయింట్లు, మౌళిక సదుపాయాల డొమైన్లో 190కి 84 పాయింట్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్ కు దక్కాయి. సాధారణంగా విద్యా రంగంలో సంస్కరణలు ప్రస్తుత విధానాన్ని మెరుగు పరిచే విధంగా ఉండాలి తప్ప మొత్తం వ్యవస్థనే మార్చేలా ఉండకూడదు. నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి 33 ఏళ్లకు పైగా పట్టింది. కానీ ఏపి ప్రభుత్వం రెండేళ్లకోసారి పాఠ్య ప్రణాళిక మార్చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని చెబుతున్నా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని, పిల్లల సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయని పై నివేదికలు బట్టబయలు చేశాయి. పరిస్థితి ఇలా ఉంటే సిబిఎస్ ఈ, ఐబి అంటూ మభ్యపెట్టకుండా విద్యలో, బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెరిగే విధంగా సరైన దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోపోతే భావి తరాలు దారుణంగా నష్ట పోతాయి.

## వర్షాకాలంలోనూ విద్యుత్ కోతలా?

- ఇబ్బందుల్లో ప్రజలు, జే-ట్యాక్స్ వసూళ్లలో ముఖ్యమంత్రి, మంత్రులు
- అప్రకటిత విద్యుత్ కోతలకు అన్నదాతలు బలికావాలా?
- పాలన చేతగాకపోతే దిగిపోవాలి...
  అంతేగానీ 18 గంటలు కరెంటు కోతలు విధిస్తారా?
- ధ్వజమెత్తిన విద్యుత్‌శాఖ మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ఓవైపు ప్రజలు, మరోవైపు రైతులు తీవ్ర ఇబ్బందులకు పడుతుంటే.. ముఖ్య మంత్రి, మంత్రులు జే-టాక్స్ వసూళ్లలో మునిగితేలుతూ విద్యుత్ కోతలతో ప్రజలను వేధిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, విద్యుత్‌శాఖ మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు విమర్శించారు. అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా అప్రకటిత కరెంటు కోతలు విధిస్తూ వినియోగదారులకు పగలే చుక్కలు చూపిస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో కళావెంకట్రావు దుయ్యబట్టారు. వర్షాకాలంలో కూడా విద్యుత్ కోతలు పెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల 15 గంటల నుంచి 18 గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నారు. అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు తాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. వినియోగదారులు ఎప్పుడు సబ్‌స్టేషన్లు ముట్టడిస్తారోనని విద్యుత్ ఉద్యోగులు భయంతో వణుకుతున్నారు. కొన్నిచోట్లయితే విద్యుత్ ఉద్యోగులు సబ్‌స్టేషన్లు వదిలి పారిపోతున్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై నాలుగేళ్లలో రూ.57 వేల కోట్ల భారం వేసి కూడా, కరెంటు కోతలు విధిస్తారా?

రాయలసీమలో ఓ వైపు వర్షాభావ పరిస్థితులతో రైతులు సాగునీటికి కటకటలాడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మరోవైపు అప్రకటిత కరెంటు కోతలతో అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు. నీరులేక నారుమళ్లు ఎండిపోతున్నాయి. మొలకదశలోనే ఎండిపోతున్న పంటలకు ఎవరు సమాధానం చెబుతారు. ముఖ్యమంత్రి, మంత్రులు దీనికి ఏం సమాధానం చెబుతారు? రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేయడం వల్లే వర్షాకాలంలో కూడా ప్రజలకు కరెంటు కష్టాలు తప్పటం లేదు. పక్క రాష్ట్రాలకు విద్యుత్ అమ్మే పరిస్థితి నుంచి పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసే స్థాయికి రాష్ట్రాన్ని దిగజార్చారు. జగన్ రెడ్డి చేతగానితనంలో ఈ ఏడాది ఖరీఫ్ పంట చేతికి వస్తుందో లేదో అన్న భయాందోళనలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. విద్యుత్ ఎప్పుడొస్తుందో తెలియక రాత్రింబవళ్లు అన్నదాతలకు పంటపొలాల వద్ద కాపలా కాయాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో అనేక చోట్ల లో-ఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. తెలుగు ప్రజలు మరిచిపోయిన లో-ఓల్టేజీ సమస్యను జగన్‌రెడ్డి మరలా పరిచయం చేస్తున్నారు. అభివృద్ధి అంటే నిన్నటి కంటే నేడు బాగుండడం అని పాదయాత్రలో ఊదరగొట్టిన జగన్ రెడ్డి నిన్న లేని కరెంటు కోతలు నేడు పెట్టడమేనా అభివృద్ధి? జగన్ రెడ్డి చేతగానితనంతో రాయలసీమ రైతులు వలసబాట పట్టే పరిస్థితులు దాపురించాయి. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి కరెంటు కోతలకు చెక్ పెట్టాలి. లేదంటే ప్రజల తిరుబాటును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కళావెంకట్రావు హెచ్చరించారు.

## నాకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

### టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లాల రాజకుమార్ రెడ్డి



**మంగళగిరి (చైతన్యరథం):** ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబుల నుంచి తనకు ప్రాణ హాని ఉందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లాల రాజకుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ నెల 23వ తేదీన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు మారేడుమిల్లి మండలం, కుట్రవాడ గ్రామంలో మారణాయుధాలతో తనను వెంబడించినట్లు డీజీపీకి తెలిపారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని పల్లాల రాజకుమార్‌రెడ్డి డీజీపీకి విన్నవించారు.

# జేపీ పవర్ వెంచర్స్ అసలు డాన్ జగన్ రెడ్డే

- ప్రభుత్వానికి రూ.302కోట్లు ఎగ్గొట్టిన సబ్ కాంట్రాక్టర్ ఎవరు?
- జేపీ సంస్థ త్రైమాసిక ఆర్థిక రిపోర్టుల సాక్షిగా పట్టాభి ధ్వజం



అమరావతి: రాష్ట్రంలో ఇసుకతవ్వకాల కాంట్రాక్ట్ పొందిన జేపీ పవర్ వెంచర్స్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బినామీ కంపెనీ అని, సబ్ కాంట్రాక్ట్ పొందిన మరో సంస్థ ప్రభుత్వానికి రూ. 302కోట్లు ఎగ్గొట్టిందని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ వెల్లడించారు. జేపీ పవర్ వెంచర్స్ రిపోర్టుల సాక్షిగా జగన్‌రెడ్డి ఇసుకదోపిడీపై ఆయన ధ్వజమెత్తారు.

నాలుగున్నరేళ్లలో ఇసుకాసురుడు జగన్ రెడ్డి సాగించిన రూ. 40వేల కోట్ల ఇసుక దోపిడీని టీడీపీ అధినేత చంద్రబాబు ఇప్ప టికే ప్రజలముందు ఉంచారని, దానికి సంబంధించి ఆయన పలు ప్రశ్నలు సంధించారని, ఇటీవలే లోకేశ్ యువగళం పాదయాత్రలో ఒక క్విజ్ ప్రోగ్రామ్ నిర్వ హించిన సందర్భంలో జగన్‌రెడ్డికి ఇష్టమైన ఆహారం ఏమిటని ప్రశ్నిస్తే ప్రజలందరూ మూకుమ్మడిగా ఇసుకేనని చెప్పారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో మంగళవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డికి ఇసుక అంటే అమితమైన ప్రీతి. ఇసుక తినడం అయనకు చాలా ఇష్టం. వేలకోట్లు వస్తు న్నాయి కాబట్టే ఆయనకు అదంటే అంత ఇష్టం. జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డి వాళ్ల ఇసుక మాఫియా ఈ నాలుగేళ్లలో 40కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుకదోపిడీతో రూ.40వేల కోట్లు దిగమింగారు. లక్షలాది భవన నిర్మాణ కార్మికుల జీవితాలు నాశనంచేసి, పేదల సొంతింటి కలను భగ్నం చేసి మరీ ఈ ఇసుకాసురుడు తన దోపిడీ కొనసాగిస్తు న్నాడు. చంద్రబాబునాయుడు ప్రజలకోసం ఇసుకను ఉచితంగా అందిస్తే, జగన్ రెడ్డి ఆ విధానాన్ని రద్దు చేసి దాన్ని మింగడం మొదలెట్టాడని పట్టాభి రామ్ చెప్పారు.

ఇసుక కుంభకోణంపై చంద్రబాబు ఇప్పటికే ముఖ్యమంత్రికి పలు ప్రశ్నలు సంధించారు. వాటిపై ఈ ఇసుకాసురుడు నోరు విప్పలేదన్నారు.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ అనే డమ్మీ కంపెనీని తెరపైకి తెచ్చి, దాన్ని కాగితాలకే పరిమితం చేసి ఇతర బినామీ వ్యక్తులను తీసుకొచ్చి వారికే ఇసుక తవ్వకాలు అప్పగించారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ కేవలం పేరుకే. వ్యవహారం మొత్తం నడుపుతోంది జగన్‌రెడ్డి... అతని బినామీలేనని పట్టాభి రామ్ తేల్చిచెప్పారు.

**జేపీ పవర్ వెంచర్స్ వెల్లడించిన నిజాలు:**

1. జూలై 28, 2023న జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారు బీ.ఎస్.ఈ (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్), ఎన్.ఎస్.ఈ (నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్)లకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన క్వార్టర్లీ ఫైనాన్షియల్ రిపోర్టును సెక్యూ రిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్ యాక్ట్-2015 సెక్షన్ 33(3) ప్రకారం సమర్పించడం జరిగింది. సదరు రిపోర్టులో రెండు సంవత్సరాల పాటు ఏపీలో ఇసుక తవ్వకాలకు సంబంధించి 14 మే 2021న రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన డైరెక్టరేట్ అఫ్ మైన్స్ అండ్ జియాలజీ వారితో కాంట్రాక్ట్ కుదుర్చుకున్నామని, రెండేళ్ల కాంట్రాక్ట్‌కు సంబంధించి ప్రభుత్వానికి రూ.1528 కోట్లు చెల్లిం చాల్సి ఉందని, సదరు కాంట్రాక్ట్ ను మరో పార్టీకి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చినట్టు (పేరు వెల్లడించలేదు) స్పష్టంగా పేర్కొ న్నారు. మేం చెల్లిస్తామన్న రూ.1528 కోట్లను సబ్‌కాంట్రాక్ట్ తీసుకున్న పార్టీ, ఏపీ ప్రభుత్వానికి చెల్లిస్తుందని, ఈ వివరాలను డీఎంజీ (డైరెక్టరేట్ అఫ్ మైనింగ్ అండ్ జియాలజీ) వారు నోట్ చేసుకున్నారని చెప్పడం జరిగింది. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ ఎవరికైతే సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిందో సదరు పార్టీ 30 జూన్ 2023 నాటికి రూ.302.45 కోట్లు ఏపీ ప్రభుత్వానికి బాకీ పడిందని, జేపీ పవర్ వెంచర్స్ వారు వారి ఫైనాన్షియల్ రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నారు. సదరు సబ్ కాంట్రాక్టర్ ఎవరో.. వారు ప్రభుత్వానికి ఎందుకు రూ.302.45 కోట్ల బకాయిలు బాకీపెట్టారో, ఇసుకాసురుడు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. సదరు సబ్ కాంట్రాక్ట్ పొందిన (వ్యక్తి / సంస్థ) చెల్లించాల్సిన రూ.302.45 కోట్లు చెల్లిస్తారనే ఆశాభావం తమకు ఉందని జేపీ పవర్ వెంచర్స్ తన రిపోర్టులో రాసింది. అలా రాయడం వెనకున్న మతలబు ఏమిటో కూడా జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు.
2. 9 మే 2023న జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ బీ.ఎస్.ఈ, ఎన్.ఎస్.ఈలకు సమర్పించిన మరో క్వార్టర్లీ ఫైనాన్షియల్ రిపోర్టులో కూడా ఇదే అంశం ప్రస్తావించారు. ఏపీలో ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్ పొందిన సబ్ కాంట్రాక్టర్ 31 మార్చి 2023 నాటికి 216.90 కోట్లు డైరెక్టరేట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ (డీఎంజీ) వారికి చెల్లించాల్సి ఉందని స్పష్టంగా పేర్కొ న్నారు. అది కాస్త 30 జూన్ 2023 నాటికి 86కోట్లు పెరిగి రూ.302.45 కోట్లకు చేరింది. అదే విధంగా ఎస్క్రో అకౌంట్ ప్రారంభించడం వంటి నిబం ధనలను కూడా సదరు పేరులేని సబ్ కాంట్రాక్టర్ పాటించలేదని కూడా నివేదికలో పేర్కొన్నారు. ఈ లెక్కన సదరు ఊరూ పేరూ లేని సబ్ కాంట్రాక్టర్ని తెరపైకి తీసుకొచ్చి, జేపీ వెంచర్స్ సంస్థను డమ్మీగా చూపుతూ, జగన్ రెడ్డి అతని గ్యాంగే రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ సాగిస్తోం దని స్పష్టమవడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.302.45 కోట్లు ఎగనామం పెట్టారన్న విషయం కూడా అర్థమ వుతోంది. పేరులేని అ సబ్ కాంట్రాక్టర్ ఎవరో.. ఇసుకాసురుడు జగన్ రెడ్డికే తెలియాలన్నారు.
3. ఏపీలో జరిగే ఇసుకతవ్వకాలకు తమ కు ఎలాంటి సంబంధంలేదని జయ ప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ చెబుతుం టే, ఆ సంస్థ పేరుతో బిల్లులిస్తూ, ఇసుక తవ్వకాలు, విక్రయాలు ఎవరు జరుపుతున్నారో ఇసుకాసురుడు జగన్ రెడ్డే చెప్పాలి.ఎవర్ని మోసగించడానికి నేటికీ జేపీ పవర్ వెంచర్స్ పేరుతో బిల్లులు ఇస్తున్నారని తెదేపా నేత పేర్కొన్నారు.

ఎవరో ఊరూపేరూ లేని సబ్ కాంట్రా క్టర్ని తెరపైకి తెచ్చి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థను డమ్మీగా తెరపై చూపు తూ, జగన్ రెడ్డి అతని గ్యాంగ్ ఇసుక మాఫియాగా ఏర్పడి ఈ నాలుగేళ్లలో రూ.40 వేలకోట్లు దోచేశాడు. రూ.40 వేలకోట్లలో ప్రభుత్వానికి కట్టే రూ.1528 కోట్లు ఏ మూలకు వస్తాయి? దానిలో కూడా మరలా రూ.302 కోట్లు జగన్ రెడ్డికి ఇష్టుడైన ఆ పేరులేని సబ్ కాంట్రా క్టర్ ప్రభుత్వానికి ఎగనామం పెట్టాడు. అ సబ్ కాంట్రాక్టర్ ఎవరనేది ఇసుకాసురుడు జగన్ రెడ్డే చెప్పాలి.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ఏపీలోజరిగే ఇసుక తవ్వకాలతో తమకెలాంటి సంబంధంలేదని, వాళ్ల ఆడిట్ రిపోర్టుల్లో చెబుతుంటే, పైకి ఆ సంస్థ బిల్లులు ఇస్తూ, లోపల ఇసుక దోపిడీ మొత్తం జగన్ రెడ్డి అతని గ్యాంగే యథేచ్ఛగా చేస్తోంది. ఈ విధంగా ప్రజల్ని ఎంతకాలం మోసగిస్తావు జగన్ రెడ్డి?

తాను సాగిస్తున్న ఇసుకదోపిడీపై ఇసుకాసురుడు జగన్ రెడ్డి నోరు విప్పాల్సిందే. చంద్రబాబునాయుడు ప్రశ్నలు అడిగి 48 గంటలు దాటినా జగన్ రెడ్డి స్పందించే స్థితిలో లేడని, అందుకే జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ అడిట్ రిపోర్టుల సాక్షిగా మరలా ప్రశ్నిస్తున్నామని పట్టాభి రామ్ తెలిపారు.

**రీచ్‌ల వారీగా వివరాలు వెల్లడించాలి**

ఊరూపేరు లేని అ సబ్ కాంట్రాక్టర్ ఎవరు.. అ పేరుతో జగన్ రెడ్డి ఇసుక మాఫియా ఈ నాలుగేళ్లలో ఎన్ని రీచ్ లలో ఎంతెంత ఇసుక తవ్వింది? ఎవరెవరినీ ఎక్కడెక్కడ పెట్టారు? రాష్ట్రంలోని ఇసుక తవ్వకాలను సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిన విషయం డీఎంజీ వారికి తెలుసని, వారు అన్నివివరాలు నోట్ చేసుకున్నారంటున్న జేపీ పవర్ వెంచర్స్ సంస్థ ఆడిట్ రిపోర్టుల్లోని అంశాలపై ఏం సమాధానం చెబుతారు? రూ.302.45 కోట్లు ప్రభుత్వానికి బాకీ పెట్టింది ఎవరో చెప్పాలి. తక్షణమే జిల్లాలవారీగా ఇసుక రీచ్ లను ఎవరికి కట్టబెట్టారో, ఎంతెంత తవ్వకాలు జరుపుతున్నారనే పూర్తి సమాచారాన్ని కూడా ప్రజల ముందు ఉంచాలి. రాష్ట్రంలోని సహజ వనరులన్నింటినీ మింగేస్తున్న జగన్ రెడ్డి కేవలం ఇసుకద్వారానే రూ.40 వేలకోట్లు దోచేశాడన్నది పచ్చినిజం. రాష్ట్రంలోని ఇసుకను ఇతర రాష్ట్రాల్లో అమ్ముకుంటూ, సబ్ కాంట్రాక్టర్ల ముసుగులో దోపిడీ చేస్తున్నాడు కాబట్టే ఇసుకాసురుడు జగన్ రెడ్డి, టీడీపీ అధినేత ప్రశ్నలపై నోరు విప్పడంలేదు. చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, డమ్మీ కంపెనీని తెరపైకి తెచ్చి, దాన్ని అడ్డంపెట్టుకొని బినామీలతో అడ్డగోలుగా జగన్ రెడ్డి అతని ఇసుక మాఫియా సాగిస్తున్న ఇసుకదోపిడీని ప్రజలు కూడా తెలుసుకోవాలని పట్టాభి రామ్ సూచించారు.

## ప్రజలకు చంద్రబాబు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ భారతీయ భాషా శాస్త్రవేత్త, తెలుగు వెలుగు గిడుగు వేంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకుంటున్న వేళ...ప్రపంచవ్యాప్త తెలుగువారందరికీ శుభాకాం క్షలు తెలుపుతున్నట్లు చంద్రబాబు ఎక్స్(గతంలో ట్విట్టర్)లో పేర్కొన్నారు. తెలుగు వ్యవహా రిక భాషలోనే పుస్తక రచన చేయాలని ఉద్యమించి, సాహిత్యాన్ని సామాన్యుడికి చేరువచేసిన గిడుగు రామ్మూర్తి స్మృతికి నివాళులర్పిస్తున్నాను. విద్యావ్యాప్తి జరగాలంటే బోధన జరిగే భాష మాతృభాషే అయివుండాలని ఆయన ఆశించారు. గిడుగు వారి ఆశయ స్ఫూర్తిగా... తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం దగ్గర నుంచి, పాలనలో తెలుగును ప్రవేశపెట్టడం వరకు తెలుగు భాషవ్యాప్తికి,సంరక్షణకు నడుంకట్టింది తెలుగుదేశమే. తెలుగుభాషను కాపా డుకునేందుకు అందరంకలిసికట్టుగా పాటుపడాలనికోరుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో హరికృష్ణ వర్ధంతి

నందమూరి హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ కేంద్రకార్యాలయంలో అయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలుగుదేశంపార్టీకి అయ న అం దించిన సేవలను ఈసందర్భంగా నేతలు గుర్తుచేసుకున్నారు.హరికృష్ణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏపీ రమణ, టీడీపీ బ్రాహ్మణ సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్,టీడీపీ కార్యాలయ అహ్వాన కమిటీ సభ్యులు షేక్ హసన్‌బాషా, హెచ్ఆర్డీ సభ్యులు రాజేంద్రప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు దేవినేని శంకర్‌నాయుడు, గంటా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడులో మరోసారి బరితెగించిన వైసీపీ

**దొరికిన వారిని దొరికినట్టు చితకబాదడంతో పలువురికి తీవ్ర గాయాలు**

**ఒకరి పరిస్థితి విషయం... పట్టించుకోని పోలీసులు**



మాచర్ల (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో మరోసారి వైసీపీ అరాచకానికి దిగింది. మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో తెలుగుదేశం కార్యకర్తల ఇళ్లపై వైసీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడులకు దిగారు. వైసీపీ నేతలు ఇళ్లలోకి చొరబడి దాడులు చేస్తున్నా పోలీసులు స్పందించలేదు. దీంతో టీడీపీ సానుభూతి పరులు భయంతో పరుగులు తీశారు. వైసీపీ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని వెల్దుర్తి పోలీసులకు సమాచారం అందించినా సకాలంలో స్పందించలేదని టీడీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశాయి. దాదాపు గంట సేపు వైసీపీ కార్యకర్తలు గొట్టిపాళ్లలో బీభత్సం సృష్టించారు. కర్రలు, మారణాయుధా లతో సంచరిస్తూ టీడీపీ కార్యకర్తలను దొరికిన వారిని దొరికినట్టు చితకొబాదా రు. టీడీపీ నేత బాబుపై గొడ్డలితో దాడి చేయడంతో అతనికి తీవ్రగాయాలయ్యా యి.క్షతగాత్రులకు మాచర్లప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స అందిస్తున్నారు. టీడీపీ నేత నక్కా శివరాజుపై ప్రత్యర్థులు గొడ్డ లితో దాడి చేశారు. దీంతో శివరాజు పరి స్థితి విషమంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

**ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన ప్రత్తిపాటి పుల్లారావు**

మాచర్ల ఘటనపై మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్పీతో మాట్లాడిన ఆయన పోలీసుల తీరుపై మండిపడ్డారు. గొట్టి పాళ్లలో అంత గొడవ జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించా రు. ఎమ్మెల్యే తమ్ముడి పుట్టినరోజు వేడుకల్లో బిజీగా ఉన్నారా? అని నిల దీశారు. నాలుగు గంటలుగా గొడవ జరుగుతుంటే పోలీసులు ఎందుకు వెళ్ల లేదు? వైసీపీ నాయకుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఘటనపై విచారణ జరిపి దోషుల్ని శిక్షించాలని పుల్లారావు డిమాండ్ చేశారు.

## చంద్రుడిపై సల్ఫర్ సహా పలు ఖనిజాలు గుర్తించిన రోవర్

బెంగళూరు: జాబిల్లి ఉపరితలంపై పరిశోధనలు చేసిన ప్రజ్ఞాన్ రోవర్ పలు ఖనిజాలను గుర్తించింది. ఈ మేరకు ఇస్రో కీలక ప్రకటన చేసింది. రోవర్‌లోని లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ పరికరం (లిబ్స్) పరికరం చంద్రుడి దక్షిణ ధృవంపై సల్ఫర్ ఉనికిని గుర్తించినట్లు ఇస్రో తెలిపింది. అల్యూమినియం, కాల్షియం, ఫెర్రమ్, క్రోమియం, టైటానియం, సిలికాన్, మాంగనీస్, ఆక్సిజన్‌ను కూడా గుర్తించింది. హైడ్రోజన్ కోసం పరిశోధన జరుగుతున్నట్లు ఇస్రో తెలిపింది. లిబ్స్ పరికరం బెంగళూరులోని ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ ప్రయోగశాలలో అభివృద్ధి చేశారు. చంద్రుడిపై మట్టి, రాళ్లను అధ్యయనం చేసేందుకు, రసాయన, ఖనిజాలను గుర్తించేందుకు లిబ్స్ పరికరాన్ని పంపించారు.

## పోలవరంపై కార్యాచరణ ప్రణాళిక: కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్టుపై నాలుగైదు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కేంద్ర జలశక్తిశాఖ నిర్ణయించింది. పోలవరంపై మంగళవారం నిర్వహించిన అంతర్గత సమీక్షలో నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ కార్యాచరణ ప్రణాళిక మేరకు ప్రాజెక్టు నిర్మాణం కొనసాగించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. జలశక్తిశాఖ సలహాదారు వెదిరే శ్రీరామ్‌కు కార్యాచరణ ప్రణాళిక తయారీ బాధ్యత అప్పగించనున్నారు. డయాఫ్రం వాల్, గైడ్ బండ్ పై అధ్యయనం చేస్తున్న సంస్థతోనే ఈ కార్యాచరణ రూపొందించాలని నిర్దేశించింది.

## ఆంధ్రప్రదేశ్ పాలకుడికి ఎలాగూ తెలుగు అంటే ఆసక్తి లేదు..

**భాషను ప్రజలే కాపాడుకోవాలి: పవన్ కల్యాణ్**

అమరావతి: తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ఓ ప్రకటన ద్వారా స్పందించారు. మాట్లాడే భాష, రాసే భాష ఒకటే కావాలని తపించి, ఆ దిశగా వ్యావహారిక భాషోద్యమాన్ని నడిపిన గిడుగు వెంకటరామమూర్తిని తెలుగు జాతి ఎన్నడూ మరువకూడదని తెలిపారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల భాషలోకి తీసుకువచ్చి మన మాతృ భాషకు జీవం పోసిన వ్యక్తి గిడుగు అని కొనియాడారు. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి గారికి అంజలి ఘటిస్తున్నానని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పాలకుడికి ఎలాగూ తెలుగు అంటే ఆసక్తి లేదు. కాబట్టి ప్రజలే తెలుగు భాషను కాపాడుకునే బాధ్యతను స్వీకరించాలి. తెలుగు భాష అభివృద్ధి కోసం ఏర్పాటైన ప్రభుత్వ విభాగాల పనితీరును గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. వారు విడుదల చేసే ప్రకటనల్లోనూ, విద్యాశాఖ నుంచి వచ్చే ప్రకటనల్లోనూ ఎన్ని అక్షర దోషాలు ఉంటున్నాయో చూస్తేనే తెలుస్తుంది. అలాంటి వారి నుంచి భాషా వికాసాన్ని ఆశించలేం.

వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడైన గిడుగు వెంకటరామమూర్తి గారి స్ఫూర్తిని తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు, సాహితీవేత్తలు అందిపుచ్చుకోవాలి. చిన్నారులు ఓనమాలు నేర్చుకునే దశ నుంచే మన మాతృభాషను దూరం చేసే విధంగా ఉన్న పాలకుల తీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్ కమిటీ భేటీ

**బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు**

అమరావతి: ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉప సంఘం భేటీ ముగిసింది. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్)విధానాలపై ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. భేటీ అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాలతో చర్చలు సుహృద్భావవాతావరణంలో జరిగాయి. మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడిగాయి. అధ్యయనం చేసినతర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాం అని అన్నారు. (జీపీఎస్)పై మంగళవారం సచివాలయం రెండో బ్లాక్‌లో మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్థికశాఖ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

జీపీఎస్‌పై లిఖితపూర్వక ప్రతిపాదనలు సమర్పించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, ఆస్కార్‌రావు, తదితరులు హాజరయ్యారు. ఉపాధ్యాయ సంఘాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి.

**చర్చలపై సీపీఎస్ ఉద్యోగుల ఆగ్రహం**

జీపీఎస్ ఆర్డినెన్స్‌లోని అంశాలు బయటకు చెప్పకుండా ఈ చర్చలేమిటని సీపీఎస్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలతో చర్చలను సీపీఎస్ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. నలుగురు జేఏసీ నాయకులు కట్టప్పలుగా మారి ఉద్యమాన్ని అమ్మేశారంటూ ఏపీ సీపీఎస్‌ఈఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాజేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ పదవుల కోసం ఆశపడి జేఏసీ నాయకులు ఉద్యమాన్ని నీరుగారుస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో ఇద్దరే కట్టప్పలు ఉండేవారని, ఇప్పుడు నలుగురు ఉన్నారని విమర్శించారు. వారి వల్ల తమకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేసే విధంగా 'వై నాట్ ఓపీఎస్' పేరిట నిరసన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. జేఏసీలో ఉన్న ప్రధాన సంఘాల నాయకులను తాము చలో విజయవాడకి ఆహ్వానించలేదని, వారు రావడం వల్ల తమకు నష్టం జరుగుతుందనే పిలవలేదన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులతో తాము పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ బాగుందని చెప్పిన వారికైనా డ్రాఫ్ట్‌లో ఏముందో తెలుసా అని నిలదీశారు.

# భవిష్యత్తు గ్యారెంటీ - ఇది చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**శ్రేణులకు పిలుపునిచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): నియోజకవర్గంలోని టీడీపీ క్రియాశీలక నేతలకు (తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షలు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు, ఐటీడిపి సభ్యులు) బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నియోజకవర్గ టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేపట్టారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ నుంచి నిర్వహించనున్న బాబు ష్యూరిటీ- భవిష్యకు గ్యారంటీ కార్యక్రమంపై సోమిరెడ్డి శ్రేణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న సాధారణ ఎన్నికలలో అంతా కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేసి వైసీపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచాల రావు, మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణా రెడ్డి,పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు మేదరమెట్ల కోదండరామ నాయుడు, క్లస్టర్ యూనిట్,బూత్ ఇంచార్జీలు, నియోజకవర్గం మండలాల మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే బ్రాహ్మణ సంక్షేమం

**- పార్టీ గెలుపునకు బ్రాహ్మణులు కృషి చేయాలి: అశోక్‌బాబు**



అమరావతి (చైతన్యరథం): బ్రాహ్మ ణులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టీడీపీ అని పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, అనుబంధ సంఘాల ఇంఛార్జి పరుచూరి అశోక్ బాబు అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు రాష్ట్రంలోని బ్రాహ్మ ణులు కృషి చెయ్యాలని పిలుపునిచ్చా రు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ మీటింగ్ జరిగింది. కమిటీ రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ బాబు మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నవ్యాంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసింది నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనన్నారు. నేడు పార్టీలో బ్రాహ్మణులకు ప్రత్యేక సాధికార కమిటీ వేశారన్నారు. దీనిద్వారా బ్రాహ్మణులు వారి సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు, వారి రాజకీయ ఎదుగుదలకు ఈ కమిటీ ఉపయోపడుతుందన్నారు. బ్రాహ్మణులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టీడీపీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు రాష్ట్రంలోని బ్రాహ్మణులు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వము నిర్వీర్యం చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ ను తిరిగి అన్ని పథకాలతో పునరుద్ధరించేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. అంతేకాక అర్చకులకు, పురోహితులకు, క్యాటరింగ్ వృత్తిలో ఉండే బ్రాహ్మణుల సంక్షేమం కోసం కూడా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొత్త పథకాలకు ఆలోచన చేస్తోందన్నారు. మనందరం పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు ఏవీ రమణ, డొక్కా జగన్నాధబాబు, కే కుసుమ కుమారి, సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు టీవీ శ్రీరామమూర్తి, ఈమని సూర్యనారాయణ, గూడూరి శేఖర్, చిత్రపు హనుమంతరావు, తడకపల్లి సుధ, గార్లపాటి విజయకుమార్, రాపర్తి త్రివేణి ప్రసాద్, చింతపల్లి రమణ, ముత్య వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్యమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యం: నారా భువనేశ్వరి

**- వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం**

**- లోకేష్ పాదయాత్ర చేస్తుంటే కన్నీళ్లు ఆపుకోలేకపోయా**

**- ప్రస్తుతం పాదయాత్రలో లోకేశ్ రాటుదేలారు**



కుప్పం(చైతన్యరథం): ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకెళ్తోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం ప్యాలెస్ రోడ్డులో ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఎన్టీఆర్ సంజీవని' మెడికల్ క్లినిక్, సంచార ఆరోగ్య రథాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. తొలుత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. పెద్ద బంగారు నత్తంలో మెగా వైద్య శిబిరాన్ని అమె ప్రారంభించారు. అ తర్వాత రోడ్డుమార్గంలో శాంతిపురం మండలం శివ పురం వద్ద నిర్మాణంలో ఉన్న సొంతింటి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీఎస్ మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

**లోకేశ్ గురించి మాట్లాడుతూ భువనేశ్వరి భావోద్వేగం**

టీడీపీ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో దూసుకుపోతున్నారు. లోకేశ్ పాదయాత్రకు ప్రజాదరణ ఎంతగానో లభిస్తోంది. ప్రభుత్వం నుంచి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ అన్నింటినీ అధిగమిస్తూ లోకేశ్ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ క్రమంలో లోకేశ్ పాదయాత్రపై తల్లి భువనేశ్వరి తొలిసారి స్పందిస్తూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మంగళవారం కుప్పంలో పర్యటించిన భువనేశ్వరి మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్ర నిర్వహించాలని భావించినప్పుడు ముందు ఆవేదనకు, ఆందోళనకు గురయ్యానని చెప్పుకొచ్చారు. తొలుత పాదయాత్ర చేస్తుంటే తన కళ్ళ నుంచి నీళ్లు ఆపుకోలేకపోయా నని తెలిపారు. లోకేశ్ తనకు ధైర్యం చెప్పిన తర్వాత తనలో మనోధైర్యం వచ్చిందన్నారు. ప్రస్తుతం పాదయాత్రలో లోకేశ్ రాటుతేలిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఇక ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రజల కోసం లోకేశ్ పాదయాత్ర పూర్తి చేసి తీరతారన్నారు. పాదయాత్రలోనే కాదు వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ కుటుంబంపై ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రం కోసం, ఈ ప్రజల కోసం తమ కుటుంబం ప్రాణాలు ఒడ్డి పోరాడుతోందన్నారు. ఈ పోరాటం ఇలాగే కొనసాగిస్తామని, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టీడీపీ అధికారంలోకి వస్తుందని నారా భువనేశ్వరి ధీమా వ్యక్తం చేశారు.

**సోదరి పురందేశ్వరికి కృతజ్ఞతలు**

అలాగే దివంగత ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల పట్ల భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. తండ్రి ఎన్టీఆర్ పేరు మీద వంద రూపాయల నాణెం విడుదల విషయంలో సోదరి పురందేశ్వరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తన తండ్రి పేరుపై నాణెం విడుదల గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు తన తండ్రి పేరుపైన కొనసాగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

# ఇసుకాసురుల భరతం పడతాం





- రాష్ట్ర వ్యాప్తంగా నినదించిన టీడీపీ శ్రేణులు
- తహశీల్దార్ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు
- ఇసుక అక్రమ క్వారీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- లేకుంటే తామే రంగంలోకి దిగి ఇసుక గుట్టల్ని ప్రజలకు ఉచితంగా అందిస్తామని హెచ్చరిక

అమరావతి (చైతన్యరథం): ఉచితంగా అందే ఇసుక పాలసీపై నిందలేసి, నానా యాగీ చేసిన జగన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక నూతన ఇసుక పాలసీ పేరుతో రూ.40వేల కోట్లు దిగమింగారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థను తెరముందుకు తెచ్చి తెర వెనుక తన అనుయాయులతో



ఇసుక మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. తన అనుచరులతోనే దగ్గరుండి ఇసుక మాఫియాను నడిపిస్తూ.. తన ఖజానా నింపుకుంటున్నారు. హోల్ సేల్ దోపిడీ చేస్తూ భవన కార్మికుల పొట్ట కొడుతున్నారని తెలుగుదేశం



పార్టీ శ్రేణులు హోరెత్తించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చిన 'ఇసుక సత్యాగ్రహం' కార్యక్రమంలో భాగంగా రెండో రోజున తహశీల్దార్ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. అక్రమంగా ఇసుక తవ్వుతున్న క్వారీలపై, నిర్వాహకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



జేపీ సంస్థకు ఇచ్చిన టెండర్ గడువు ముగిసిన తర్వాత కూడా అదే కంపెనీ బిల్లులతో ఇసుక అమ్మకాలు ముమ్మాటికీ కుంభకోణమే అన్నారు. ఇసుక రీచ్‌లో తవ్వకాలు మొదలుకుని స్టాక్ పాయింట్లకు తరలింపు, విక్రయాలు, వంటి వాటిలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, అధికార పార్టీ నాయకులే వెనకుండి అంతా నడిపిస్తున్నారు. రాష్ట్రంలో సామాన్యులకు ట్రాక్టర్ ఇసుక దొరక్కపోయినా, ఇతర రాష్ట్రాలకు వేల ట్రక్కుల ఇసుక తరలిపోతోంది. దోచుకునే వారికి దోచుకున్నంత అన్నట్లు.. కళ్లముందే అక్రమ దందా సాగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. టన్ను ఇసుక రూ.475కు మించి అమ్మితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2 లక్షలు జరిమానా అంటూ పత్రికల్లో ప్రకటనలతో హోరెత్తిస్తున్న ప్రభుత్వం



రాష్ట్రంలో ఎక్కడైనా టన్ను రూ.475కే అందిస్తున్నారా అని ప్రశ్నించారు. చివరకు ప్రభుత్వ నిర్ణయం మేరకు రూ.475కే టన్ను ఇసుక ఇవ్వాలన్నవారిపై దాడులకు దిగిన ఘటనలు కోకొల్లలుగా బయటపడినా.. ఇంకా డాంబికాలకు పోతున్నారన్నారు. భారీ యంత్రాలతో నదీ గర్భాన్ని తొలిచేసినా అధికారులు పట్టించుకోరు. వ్యవసాయ, గనులు, భూగర్భజల వనరులు, రెవెన్యూ శాఖలు ఏం చేస్తున్నాయని నేతలు ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని ఎన్జీటీ,



సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోకుండా తవ్వకాలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో పరిమితికి మించి ఇసుక




అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాలపై వెంటనే విచారణ చేపట్టాలని, జేపీ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలపై కేంద్రం విచారణ చేపట్టాలని లేకుంటే తెలుగుదేశం పార్టీ ప్రజా పోరాటానికి దిగి జగన్ రెడ్డి ఇసుక మాఫియా ఏర్పాటు చేసిన ఇసుక కొండలను ప్రజలకు ఉచితంగా పంచుతామని నేతలు హెచ్చరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్లమెంట్ నియోజకవర్గాల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సంధ్యారాణి, కూన రవికుమార్,



తెనాలి శ్రావణ్ కుమార్, బి.కె పార్థసారథి, టి.టీ నాయుడు, పులివర్తి నాని, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి, మాజీ మంత్రులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజా,



నియోజకవర్గాల ఇంఛార్జులు తోయక జగదీశ్వరి, బొనేల విజయచంద్ర, వంతల రాజేశ్వరి, బొగ్గు రమణమూర్తి, కొండపల్లి అప్పల నాయుడు, పి.వి.జి కుమార్, అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, వలవల బాబ్జి, అరిమిల్లి రాధాకృష్ణ, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, బోడే ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తంగిరాల సౌమ్య, శ్యావల దేవదత్, వేగేశ్న నరేంద్రవర్మ, విఎమ్ థామస్, కలికిరి



మురళీ మోహన్, బత్యాల చెంగల్రాయుడు, చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, అమీర్ బాబు, పుత్తా నరసింహారెడ్డి, జివి ప్రవీణ్ రెడ్డి, ఆర్ జితేంద్ర గౌడ్, ఉమామహేశ్వరనాయుడు, పరిటాల శ్రీరామ్, అకెపోగు ప్రభాకర్, పి తిక్కారెడ్డి, మన్నె సుబ్బారెడ్డి, బుద్దా రాజశేఖర్ రెడ్డి, బి.సి జనార్ధన్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, కె.ఈ శ్యాంబాబు, బి.వి జయనాగేశ్వరరెడ్డి, కె మీనాక్షి నాయుడు, కోట్ల సుజాతమ్మ, పాలంరెడ్డి దినేష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమనేని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి తదితరులు పాల్గొన్నారు.





# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీని ప్రజలకు వివరించాలి

- సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు..
- బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జీలకు
- ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పిలుపు



విజయవాడ (చైతన్యరథం) : సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో ప్రజల వద్దకు వెళ్ళి తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా సంక్షేమ పథకాలు అందించేంది వివరించాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పిలుపు నిచ్చారు. బెంజిసర్కిల్ వద్ద గల ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జీలకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది. తొలుత నందమూరి హరికృష్ణ 5వ వర్ధంతిని పురస్కరించుకని హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ అధ్యక్షత వహించారు. పలిశెట్టి అన్నారావు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర విజయవాడ తూర్పులో సూపర్ సక్సెస్ అయిందని, దాంతో వైకాపా వారికి దిమ్మతిరిగిందన్నారు. వైకాపా నాయకులు నారా లోకేష్ పాదయాత్రకు ఎవరూ రారని, విజయవాడ ప్రజలకు క్షమాపణ చెప్పి విజయవాడలో అడుగుపెట్టాలని స్థాయికి మించి మాట్లాడరన్నారు. తెదేపా ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెండు పై ఓవర్లు నిర్మించినందుకు నారా లోకేష్ క్షమాపణ చెప్పాలా? లేక స్టారమ్ వాటర్ స్కీమ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టినందుకా? లేక టిడ్కో ఇళ్ళు కట్టినందుకా? 2.3 కిమీ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేసిందుకా? కృష్ణలంక జూనియర్ కాలేజీ తెచ్చినందుకా? శ్రీస్తురాజపురం రోడ్డు, టవర్లోన్ రోడ్డు, మహానాడు రోడ్లు నిర్మాణంచేసినందుకా? అని గద్దె ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర తూర్పులో 3 కిలో మీటర్లుకు 6 గంటలకు పైగా సమయం పట్టిందంటే ప్రజలు ఏవిధంగా లోకేష్ పాయదత్రకు బ్రహ్మరధం పట్టారో అర్ధమవుతుందన్నారు.

2012 నుంచి విజయవాడ తూర్పులో రిటైనింగ్ వాల్ కోసం తాను, కనకదుర్గ పై ఓవర్ కోసం బుద్దా వెంకన్న, సింగ్ నగర్ బుడమేరు ముంపు సమస్యలపై బొండా ఉమా అనేకమార్లు ధర్నా చేసి, 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలను పరిష్కరిం చామన్నారు. వాటిని కూడా వైకాపా ప్రభుత్వమే నిర్మించినట్లుగా వైకాపా నాయకులు సిగ్గులేకుండా చెప్పుకుంటున్నారన్నారు. విజయవాడ తూర్పులో రిటైనింగ్ వాల్ కోసం తాను ప్రతి నెలా 13వ తేదీ జలదీక్షలు చేశానని, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఆ ప్రాంతానికి తీసుకువచ్చి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మూడు దశల్లో చేపట్టిన రిటైనింగ్ వాల్ మొదటి దశ 2.5 కిమీ తెదేపా ప్రభుత్వంలో ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేశామన్నారు. తదుపరి వైకాపా ప్రభుత్వం వచ్చాక 3 సం?రాలు కాలయాపన చేసి ఇప్పటికి రెండవ దశ 1.3 కి.మీ. కట్టారని మిగిలిన 1.2 కి.మీ. పనులు ప్రారంభించారని అంటే సగం రిటైనింగ్ వాల్ తేదేపా ప్రభుత్వంలోనే పూర్తియిందని, అది ప్రజలకు తెలుసునని, కాని వైకాపా వారు మొత్తం తాము నిర్మించినట్లుగా చెప్పుకోవడం. 'సిగ్గుచేటన్నారు. తాను ఒక్క ఇల్లు కూడా తీయకుండా రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వైకాపా వారు కట్టిన 1.3 కి. మీ. 350 ఇళ్ళు తీసారని, కాని ప్రభుత్వం వద్ద 500 ఇళ్ళు తీసినట్లు రాయించి మిగిలిన 150 ఇళ్ళను డబ్బులకు అమ్మేసు కున్నారన్నారు. కాల్వగట్లును కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇచ్చుకుంటున్నారన్నారు. అలాగే రిటైనింగ్ వాల్ పేరుతో కొన్ని ఇళ్ళు తీసివేసి ఆ స్థలాన్ని కూడా కబ్జా చేసి విలాసవంతమైన హెూటల్స్ నిర్మించుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు.

కేంద్ర పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ కన్వీనర్ వారం రోజులు కూడా ప్రతి ఇంటికీ వెళ్ళాలన్నారు. అలాగే యూనిట్ ఇన్చార్జీ 5 రోజులు, క్లస్టర్ ఇన్చార్జి 2 రోజులు తప్పనిసరిగా వెళ్ళాలని ఈ కార్యక్రమంలో వీరే ప్రధాన భూమిక కానున్నారన్నారు. రాష్ట్ర పార్టీ రూపొందిచిన విధంగా అయా ఇళ్ళ వద్దకు వెళ్ళి వారు ఏయే సంక్షేమ పథకాలకు అర్హులో గుర్తించాలని తద్వారా తెదేపా ప్రభుత్వం వచ్చిన మొదటి నెల నుంచే ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుంద న్నారు. ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద 3 కోట్ల మందిని రిజస్టర్ చేయాలన్నారు.

జగన్ అమ్మఒడి పేరుతో మోసం చేశారని, కాని చంద్రబాబు మోసకారి కాదని, ఇది ప్రజలకు ష్యూరిటీ కార్యక్రమమని ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, గన్నే నారాయణ ప్రసాద్, సొంగా సంజయ్ వర్మ, ఎస్. ఫిరోజ్, సుఖవాసి శ్రీనివాస్, రత్నం రమేష్, వేమల దుర్గారావు, పదాల గంగాధర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, చెన్నుపాటి కాంతిశ్రీ, పొట్లూరి సాయిబాబు, జాస్తి సాంబశివరావు, నందిపాటి దేవానంద్, దాసరి గాబ్రియేలు, ఈశ్వర్ , యలమంచిలి దేవేంద్ర, రాయి రంగమ్మ, గోగుల రమేష్, కరీముల్లా, దాసరి దాసుప్రకాస్, దోమకొండ జ్యోతి, సిద్దెల వివేక్ తో పాటు పలువరు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ఏజెంట్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం

- బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం): నియోజకవర్గంలో సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు నిర్వహించనున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ , మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపం నందు జరిగిన సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ (బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ) విస్తృతస్థాయి సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. ఇప్పటికే బాదుడేబాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు పూర్తి చేసి భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం జరుపుతున్నామన్నారు. మట్టి, ఇసుక, బుసుక, బీచ్ శాండ్ భూముల్లో బందరులో వైసీపీ నాయకులు దోచేశారన్నారు. ఇంటింటికీ తిరిగి వైసీపీ నాయకుల అవినీతి, అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు మరియు ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, వార్డు అధ్యక్షు లు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరం

- భవిష్యత్తుకు గ్యారెంటీ ట్రైనింగ్ ప్రోగ్రాంలో తెదేపా శ్రేణులకు పరిటాలశ్రీరామ్ పిలుపు



ధర్మవరం (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాలశ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగు మహిళలు భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్సర్ మినీ మేనిఫెస్టో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం అప్రాచెరువు పంచాయితీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. తెలుగు మహిళలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రతి కుటుంబానికి వివరించారు. 2024 ఎన్నికల్లో నారాచంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరచాలని, ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పరిటాలశ్రీరామ్‌ని ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

దేశ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు సృష్టించి డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు సమాజంలో గుర్తింపు తెచ్చిన వ్యక్తి చంద్రబాబు అని పరిటాల శ్రీరామ్ కొనియాడారు. దీపం పథకం అమలు ద్వారా మహిళల కష్టాలు తీర్చడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి పుట్టినిల్లు అని అన్నారు. సంక్షేమ పథకాలకు పేటెంట్ తెలుగుదేశం పార్టీని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ గుర్తు చేశారు.

## వెదిరేశ్వరం గ్రామ అభివృద్ధి అంతా తెలుగుదేశం ప్రభుత్వంలోనే : బండారు సత్యానందరావు



వెదిరేశ్వరం (చైతన్యరథం): గ్రామ అభివృద్ధి అంతా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జరిగిందని గ్రామంలో జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ఆ పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. మహాశక్తి పథకాల కరపత్రాలను తెలుగు మహిళలతో కలసి గ్రామంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కులం చూడం,మతం,ప్రాతం చూడం అని సినిమా డైలాగ్ లు కొట్టి పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో పార్టీలను చూశారని,సొంత పార్టీ వారు అనార్హులైనా ఇళ్ళ పట్టాలు కట్టబెట్టారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అర్హులైనా పట్టాలు ఇవ్వలేదని తెలిపారు.జగన్ అండ్ కో చెప్పే మాటలకి చేసే చేతలకి చాలా వ్యత్యాసాలు వుంటాయని అన్నారు.మాట తప్పం మడమ తిప్పం అని చెప్పారు గాని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలలో మాట తప్పి మడమ తిప్పుతూనే వున్నారని,అన్నిసార్లు మడమ తిప్పడం వలనేమో ఇటీవల జగన్ కాలికి శస్త్రచికిత్స చేయిచుకున్నారని చమత్కరించారు. మన కొత్తపేట కమలహాసన్ నటన నియోజకవర్గం ప్రజలు చూస్తూనే వున్నారని, విరూపాక్ష సినిమాతో సంచలన విజయం సాధించిన, అలవోకగా నటన చేయించగల దర్శకుడు వున్న గ్రామం వెదిరేశ్వరం అని మన లోకల్ కమలహాసన్ నటన ఈ గ్రామ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వైసీపి నాయకులకు చురకలు అంటించారు. మీ నటనా నిజస్వరూపం బయటపడటంతోనే ఈ గ్రామస్తులంతా వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరి మాకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు.

ఈ గ్రామ అభివృద్ధి అంతా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జరిగిందని మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సత్యానందరావు తెలిపారు. మహిళలకు చేయూతనిచ్చి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని సత్యానందరావు భరోసా ఇచ్చారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ విజయంవతం చేయాలి

- శ్రేణులకు బిటెక్ రవి పిలుపు



పులివెందుల (చైతన్యరథం): బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చేపట్టాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బిటెక్ రవి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1తేది నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్లుకు, క్లస్టర్ మరియు యూనిట్ సభ్యులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో మనకు ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం వచ్చాక ఏమి చేయబోతున్నామో జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోను ప్రతి ఒక్క తలుపు తట్టి తెలియజేయలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు "బుగ్గయ్య చౌదరి" మండల కన్వీనర్లు యూనిట్, క్లస్టర్ సభ్యులు పాల్గొనగా, తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కమిటీ పార్లమెంట్ ఇన్ ఛార్జ్ అరుణ్ వర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి తో వైసీపీ ఓటమి ఖాయం

- గుంటూరు కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో మహాశక్తి ప్రచారం



గుంటూరు (చైతన్యరథం): మహాశక్తితో వైసీపీ ఓటమి ఖాయమని, టీడీపీకి మహిళలు పెద్ద బలమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 22వ డివిజన్‌లోని 60అడుగుల రోడ్డులో టీడీపీ మహిళా నేతలు, నాయకులతో కలసి రవీంద్ర మహాశక్తి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మహాశక్తి పథకంలోని అంశాలను కోవెలమూడి రవీంద్ర మహిళలకు క్లుప్తంగా వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పేరుతో రూ.15 వేల ఆర్థిక సాయం, ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు రూరల్ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అబద్ధపు మాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డికి, ఈసారి మహిళలే బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగూర్ వలి,క్లస్టర్ ఇంచార్జి చింతకాయల రామారావు, మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి, వెంకటసాయి,కరీం,మౌళిక, తిరుమలరావు, గౌస్, మల్లికార్జున్, బత్తిన శ్రీనివాసరావు, విజయలక్ష్మి, బుజ్జి, వకుళాదేవి, కరిమున్, నసీదా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధకుడు ఎన్టీఆర్

- రూ. 100ల స్మారక నాణెం విడుదల మనసును పులకింపజేసింది
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్



అమరావతి (చైతన్యరథం): అంబేద్కర్ ఆశయసాధనే లక్ష్యంగా తెలుగుదేశం ఆవిర్భవించిందని, అంబేద్కర్ ఆశయాలే తెలుగుదేశం సిద్ధాంతంగా మలుచుకుని, అన్నం కోసం దళితులు ఆత్మగౌరవాన్ని చంపుకోకూడదని గుర్తించిన మొట్ట మొదటి నాయకుడు నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్న ఎన్టీఆర్ సంస్మరణార్థం విడుదల చేసిన రూ.100 నాణెం మనసును పులకింపచేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆకలికి, ఆత్మగౌరవానికి ఎంతో దగ్గర సంబంధం ఉందని గుర్తించిన తొలి నాయకుడు ఎన్టీఆర్. దళితులు, గిరిజనులు, బడుగులు, పేదవారు ఆకలి కోసం ఆత్మగౌరవం పోగొట్టుకోకూడదని గ్రహించి 1982లోనే కిలో బియ్యం రూ.2 లకు ఇచ్చి వారి ఆకలి తీర్చాడు. బడికి వెళ్లే ఏ దళిత బిడ్డా ఆకలితో ఉండకూడదని ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది ఎన్టీఆరే. అదే నేడు ఆహారభద్రత అంటూ ప్రపంచ దేశాలు మాట్లాడుతున్నాయి. దేశంలోనే ప్రప్రథమంగా దళితులకు పక్కా ఇళ్లు కట్టించి చేనేత సంఘాలతో బట్టలు నేయించి ఆప్కో ద్వారా దళితులకు బట్టలు అందించిన నాయకుడు అన్న ఎన్టీఆర్. 220 గురుకుల పాఠశాలలను స్థాపించి దళితులకు గురుకుల విద్యను అందించిన దళిత పెన్నిధి ఎన్టీఆర్. అంబేద్కర్ రిపబ్లికన్ పార్టీ అజెండాను అమలు చేసేందుకు నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా 1991లో బాబాసాహెబ్‌కు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందించడంలో కీలకపాత్ర పోషించారు అన్న ఎన్టీఆర్. దేశ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్టించి ఆయన జన్మదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిన దళిత పక్షపాతి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.

## మంత్రి కారుమూరి హాస్యం మితిమీరింది

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్



తణుకు (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దొంగ ఓట్లు సృష్టించింది చంద్రబాబు నాయుడుని ఆరోపణ చేయటాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. మంత్రి కారుమూరి నాగేశ్వరావు హాస్యం మితిమీరి చేస్తున్నారని రాష్ట్రంలో దొంగ ఓట్లు పెట్టించింది చంద్రబాబు నాయుడని ఆయన చేసిన వ్యాఖ్యలు హాస్యమేనని, చంద్రబాబు నాయుడు పెట్టిన దొంగ ఓటర్లే జగన్ మోహన్ రెడ్డిని గెలిపించారా ? కార్పొరేషన్ , మున్సిపల్ , స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు పెట్టించిన ఓటర్లే వైసిపి నాయకులను గెలిపోలించారా వైసిపికి గెలిపించాలని టీడీపీ దొంగ ఓట్లు పెట్టిందా అంటూ పెందుర్తి ఎద్దేవా చేశారు. నాలుగేళ్లుగా దొంగ ఓట్లను ప్రక్షాళన చేయకుండా తప్పుడు పనులు చేసి ఇపుడు ఢిల్లీ వేదికగా చంద్రబాబు నాయుడు దొంగ పనులను భహిర్గతం చేయటంతో దొరికిపోయామనే ఆందోళనలో టిడిపి పిర్యాదు చేసిన తరువాత వైసీపీ ఓట్ల వ్యవహారం మీద ఫిర్యాదు చేసిందని దొంగే దొంగ అన్నట్లు వైసిపి నేతల మాటలు ఉన్నాయని శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును ప్రజలు నమ్మటం లేదన్న మంత్రి కారుమూరి వ్యాఖ్యలను ఖండిస్తూ చంద్రబాబు నాయుడు పర్యటనకు వస్తున్న జన సందోహం చూస్తే ప్రజాదరణ ఎంత ఉందో అర్థమవుతుందని జగన్ మోహన్ రెడ్డి మీద నమ్మకం లేదనే ప్రజల్లోకి రాలేక పోతున్నారని హెలికాప్టర్‌లో తప్ప రోడ్ల మీద తిరగలేని స్థితిలో ఉన్నారని మంత్రి కారుమూరిని ఆయన స్వంత నియోజకవర్గం ప్రజలే నమ్మటం లేదని అక్కడ ప్రజలకు నమ్మకం కలిగించే ప్రయత్నం చేసుకోవాలని పెందుర్తి శ్రీనివాస్ హితవు పలికారు.



చైతన్యరథసారథి, భోళా శంకరుడు, పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందించిన స్వర్గీయ నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ లో ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు.

## అడ్డగోలుగా తరలిస్తున్న అక్రమ ఇసుక

- రెండోరోజు ఇసుక దోపిడిపై నిరసన కార్యక్రమం
- తాసిల్దార్‌కు, సీఐకు వినతిపత్రం సమర్పించిన తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీపై నిరసన కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు చందర్లపాడు తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, తెదేపా శ్రేణులు వినతి పత్రం సమర్పించారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వం అడ్డ గోలుగా అరాచకంగా అక్రమ ఇసుక ను ఏవిధంగా తరలిస్తుందో మనం చూస్తూనే ఉన్నామని, తాడేపల్లి ప్యాలస్‌కి ఈ అక్రమ ఇసుక ద్వారా ఏ విధంగా మూటలు చేరుతున్నాయో అందరికీ తెలుసునని, ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.పార్లమెంటు పరిధి లోనే నెలకి 30 కోట్లు వెళుతున్నా యంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్లు వెళ్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా దేశంలో ఏ సీఎం మీద వేయని ఫైను ఎన్‌జీటీ వారు మన రాష్ట్ర సీఎం మీద వేశారు అది నిజంగా సిగ్గుచేటు ఇప్పటివరకు ఎక్కడ ఫైన్ పడలేదు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 1500 కోట్లు పైన వేసిందంటే మన రాష్ట్రంలో ఏ విధంగా ఇసుక దోపిడీ జరుగుతుందో గమనించాలని ఆమె ఆరోపించారు. పైకేమో నీతులు చెప్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణాను ఆపేయాలని కోర్టుకు లోబడి ప్రతి ఒక్క ఆఫీసరు దీన్ని ఆపేయాలని డిమాండ్ చేస్తున్నామని సౌమ్య తెలిపారు.

నిన్న సిఐ అడ్డగోలుగా మా మీ దే కేసులు పెడతామని బెదిరించారని, అక్ర మ ఇసుక రవాణా పై మాత్రం ఏమి చర్య లు లేవని, మాపై కేసులు పెట్టడం వల్ల ఏ మి లాభం, అక్రమ ఇసుక రవాణా దారుల పై కేసులు పెట్టండి మీకు చేతనైతే అక్రమ ఇసుక రవాణాను ఆపండని హెచ్చరించారు.

## లోకేష్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు

- పర్చూరి అశోక్ బాబు, మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితోనే పలువ సేవా కార్యక్రమాలు చేపదుతున్నట్లు ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, మొహమ్మద్ నసీర్‌లు పేర్కొన్నారు. గుంటూరులో చిరువ్యాపారులకు అండగా ఉండాలనే ఆలోచనతో మొహమ్మద్ నసీర్ 10తోపుడు బళ్ళు గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం శాసనమండలి సభ్యులు, సీనియర్ నాయకులు పర్చూరి అశోక్ బాబు చేతుల మీదుగా చిరు వ్యాపారులకు అందించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ... చిరువ్యాపా రులకు జీవనోపాధి కల్పించే విధంగా చంద్రబాబు ఆలోచనలకు తగట్టుగా పేదవాడికి ధనికుడిగా మార్చేవిధంగా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా 10మందికి తోపుడు బండ్లు తూర్పు ఇన్ ఛార్జ్ నసీర్ అందించటం గొప్ప విషయమని, ప్రతి వక్కరి జీవితాల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఇవ్వగల నాయకత్వం కేవలం చంద్రబాబు, టీడీపీతోనే సాధ్యమని అశోక్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... రోడ్లపై తోపుడు బండ్లు అద్దెకు తీసుకొని జీవనం సాగించే వారికీ లోకేష్ స్ఫూర్తితో తోపుడు బండ్ల వితరణ కార్యక్ర మాన్ని ప్రారంభించమని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ పేదలకు అండగా ఉండే విధంగా అనేక సేవ కార్యక్రమాలు చేస్తు చంద్రబాబు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామన్నారు.

రాబోయే రోజుల్లో తూర్పు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి దాసరి రజామాస్టర్, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, ముప్పావరపు భారతి, షేక్. ఉస్మాన్, జమీర్, పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

- "భవిష్యత్తుకు గ్యారెంటీ-ఆదిరెడ్డితో అడుగేద్దాం" కార్యక్రమానికి విశేష స్పందన



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ఆయన పాలనకు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మంగా చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఆదిరెడ్డితో అడుగేద్దాం" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి తలుపునూ తట్టి సమస్యలు తెలుసుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రతి ఇంటి మహిళ బయటకు వచ్చి ఆదిరెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులకు హారతులు పట్టి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకే మా మద్దతు అనే భరోసా ఇస్తున్నారు.

టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు తదితరులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్‌లోని ఇంటింటికి, అలాగే ప్రతి షాపునకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ రూపొందించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని వివరించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..? తెలుగుదేశం పార్టీని అధికారంలోకి ఎప్పుడు తీసుకువద్దామా అనేంతగా జగన్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, అందుకు తాము చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ-ఆదిరెడ్డితో అడుగేద్దాం కార్యక్ర మానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, లభిస్తున్న స్పందనతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గ్రంధి రాజా, పొట్టా రాజేష్, మురళి, రవి శంకర్, ఖండవలస సాయి, కేథారి, బ్రింగ్‌మళ్ల నారాయణ, దాల్టా మురళి, పూర్ణ, ఆనంద్, టీడీపీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, అర్బన్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, ఆయా విభాగాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు - నేడు పనుల్లో భారీ దోపిడీ

- నాణ్యతలేని పనులు చేపట్టి కోట్లు దోచుకుంటున్న అధికార పార్టీ నేతలు
- పొన్నూరులో ప్రభుత్వ పాఠశాల భవనాలను పరిశీలించిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు (చైతన్యరథం) :** నాడు నేడు ఫేజ్ వన్ ఫేస్ టూ కింద అద్భుతాలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతుంటే, వాస్తవరూపంలో నాణ్యతలేని పనులు జరుగుతున్నాయని, వీటిని పరివేక్షించే నాధుడేలేడని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు పట్టణంలోని వివిధ పాఠశాలల్లో నాడు నేడులో భాగంగా జరిగిన పనులను మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడుతూ నాడు నేడు పనులలో లక్షలాది రూపాయలు దోపిడీ జరుగుతుందని, బినామీల పేరుతో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైస్కూల్లో నాణ్యత లేని స్లాబ్ చేశారని, పేరెంట్స్ కమిటీ పేరుతో పార్టీకి చెందిన బినామీలకు కాంట్రాక్టు పనులు అప్పజెప్పి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. పేరెంట్స్ కమిటీ సిఫార్సు మేరకు పనులు అప్పగిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు చెప్తున్నారని తెలియజేశారు.

ప్రభుత్వం సెంట్రల్ పూలింగ్ పేరుతో సరఫరాచేస్తున్న వస్తువులు నాణ్యత ఉండటం లేదని ఆయన అన్నారు. సివిల్ పనులకు ప్రభుత్వం సరపరా చేసే ఇసుకలో కూడా నాణ్యతలేని ఇసుకను సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చిన బ్యాగులు చిరిగిపోయాయని, బూట్లు పాడైపోవడంతో పిల్లలు బూట్లు లేకుండానే స్కూలుకు వస్తున్నారని తెలిపారు. మొదటి పేజ్ లో బోర్డులు ఇచ్చారని, రెండో ఫేజ్‌లో కంప్యూటర్ బోర్డులు ఇచ్చారని అన్నారు. ప్రజల సొమ్ము రాళ్లపాలన్నట్లుగా జగన్ పాలన సాగుతుందని ఆయన తెలియజేశారు. నాడు నేడు పేరుతో జరిగిన సివిల్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, వాటిని పర్యవేక్షించే ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సరైన నైపుణ్యం లేదన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. సివిల్ అసిస్టెంట్ల నుంచి ఏఈల వరకు ఎవరికి వారు అవినీతికి పాల్పడుతూ పనులు సరిగా పర్యవేక్షించడం లేదని ఆయన అన్నారు.

ఫేజ్ వన్ ఫేజ్ 2 కింద చేపట్టిన కొన్ని పనులకు ఇంకా డబ్బులు విడుదల కాలేదని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేసిన పనులు డబ్బులు రికవరీ చేయాలని ఉన్నతాధికారులను కోరనున్నామని నరేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మరియు బండ్లమూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీలో జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలి

- ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన నాయకులు
- వైసీపీలో మూడు లారీలు- ఆరు ట్రాక్టర్లగా సాగిపోతున్న ఇసుక మాఫియా
- రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమండ్రి (చైతన్యరథం) :** రాష్ట్రంలో ఇసుక దోపిడీ అంతకంతకు పెరిగిపోయిందని, రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచేస్తూ ముఖ్యమంత్రి జగన్ తన అనుచరులతోనే దగ్గరుండి ఇసుక మాఫియాను నడిపిస్తున్నాడని, ఇసుక దోపిడీలో జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు గ్రామంలో ఉన్న రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాలపై తమ నిరసనను వ్యక్తం చేసి దానిపై విచారణ చేపట్టవలసిందిగా ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే హోల్ సేల్ ధరకు దోపిడీ చేస్తూ భవన కార్మికుల పొట్ట కొదుతుందని,నేడు జేపీ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల ముగిసిన వైకాపా ప్రభుత్వం వారికి ఇసుక అక్రమ రవాణా చేసుకోమని వారికి సహకరిస్తుందని, ఇసుక రీచ్ లో తవ్వకాలు మొద˘లుకుని స్టాక్ పాయింట్లకు తరలింపు, విక్రయాలు, తూకం వంటి వాటిలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ అధికా రులు కూడా వైసిపి నేతలతో భాగస్వామ్యం అయ్యి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఇసుక అక్రమ వ్యాపారం నేడు మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతుందని గోరంట్ల ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని , వేల టన్నుల్లో ఇసుక వేరే రాష్ట్రాలకు తరలిపోతుంది కానీ రాష్ట్రంలో ఉన్న సామాన్య ప్రజలకు ఇసుక దొరకడం లేదని నేడు పేదవారు ఇల్లు కట్టుకోవడం ఒక కల అని అది నేడు వారికి కలగానే మిగిలిపోయిందని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న కొండలపై వారి చూపు పడిందని, నేడు ఎక్కడికక్కడ ఉన్న మట్టి కొండలను తిని వాటి స్థానాల్లో ఇసుక కొండలను ఏర్పాటు చేశారని గోరంట్ల అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఎన్‌జీటీ అదేశాలు జారీ చేసిందని వాటిని కూడా లెక్కచేయకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపదుతున్నారని,నిబంధనలు ఉల్లంఘించి భారీ యంత్రాలతో పరిమితికి మించి ఇసుక అక్రమ తవ్వకాలు చేపడితే పర్యావరణానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అంతేకాకుండా వాటి వల్ల భూగర్భ జలాలు కూడా ప్రభావితం అవుతాయని దానివల్ల సాగు మరియు తాగు నీటికీ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని గోరంట్ల అన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాలపై వెంటనే విచారణ చేపట్టాలని,జేపీ సంస్థ,మరియు రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం కూడా విచారణ చేపట్టాలని లేదంటే దీనిపై తెలుగుదేశం పార్టీ ప్రజా పోరాటానికి దిగి వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక కొండలను ప్రజలకు ఉచితంగా అందజేయవలసి వస్తుందని గోరంట్ల హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్,కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్,మార్ని వాసుదేవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పాలన చంద్రబాబుతోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ (చైతన్యరథం):** ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజా సంక్షేమ పాలన కావాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకత ఎంతైనా రాష్ట్ర ప్రజలపై ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. టీడీపీ చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళవారం వనమాడి కొండబాబు అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భముగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో అరాచకాలు, అవినీతి, భూకబ్జాలు, దోపిడీలు, తప్ప రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పితే జగన్ పాలనలో అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు కానీ, చేపట్టిన సంస్కరణలు కానీ ఏమీ లేవని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజలపై మోయలేని భారాలు మోపి రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా కుదేలు అయ్యేలా చేశారని ఆయన దుయ్యబట్టారు.

## రజిత్ భార్గవ్‌ను తక్షణం కేంద్రానికి సరెండర్ చేయాలి

- అతను ఆంధ్ర లో సర్వీస్ చేయటానికి అనర్హుడు
- డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



**అమరావతి (చైతన్యరథం):** "ప్రత్యేక హోదా అంశంపై వెలుగులోకి వస్తున్న వాస్తవాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ అధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాపై క్యాబినెట్ ఆమోదం పొంది ప్రణాళిక సంఘానికి పంపడం జరిగింది. ఆర్థికశాఖ కూడా ఆమోదించింది. అయితే అప్పుడు కేంద్రంలో బడ్జెట్ విభాగం జాయింట్ సక్రటరీగా ఉన్న రజిత్ భార్గవ్ తన స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రణాళిక సంఘం సమావేశాలకు హాజరు కాలేదు. అందువల్లనే ఆంధ్రప్రదేశ్ కు రావలసిన ప్రత్యేక హోదా రాకుండా పోయింది. దేవుడు వర మిచ్చినా పూజారి కనికరించలేదని చెప్పే సామెతగా ఈ అధికారులకు వర్తిస్తుంది." అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అగ్రహం వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రభుత్వ పెద్దల వద్ద ప్రాపకం కోసం రజిత్ భార్గవ్ లాంటి వారు ఐదు కోట్ల ఆంధ్రుల ఆర్థిక ప్రయోజనాల్ని మంట కలిపారని, ఈ విషయం వెలుగులోకి రావటం తో రాష్ట్ర ప్రజలు అట్టుడికి పోతున్నారని అన్నారు.

అనంతరం వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రత్యేక హోదాను ఇవ్వనని మొండికేసిందని, ఇలా ఐదు కోట్ల ఆంధ్రులకు అన్యాయం జరిగిందని రఫీ వివరించారు. 2014 మార్చిలో జరిగిన చివరి క్యాబినెట్ ఆమోదం... ఆ తర్వాత ఎన్నికలు.... సమీపించినందున రాజకీయ పార్టీలు ఎన్నికల సమరంలో ఉన్నందున ప్రత్యేక హోదాపై ప్రణాళిక సంఘం సమావేశాలపై జరుగుతున్న కుట్రపై దృష్టి సారించలేదు. దీన్ని అలుసుగా తీసుకున్న రజిత్ భార్గవ్ లాంటి వాళ్ళు ఆంధ్రప్రదేశ్ కు వెన్నుపోటు పొడిచారు. ప్రణాళిక సంఘం లోని అధికారులు ఎన్ని సార్లు సమావేశాలకు పిలిచినా పెడచేవిన పెట్టి ఐదు సార్లు జరిగిన సమావేశాలకు హాజరు కాకుండా ఉన్నందుకే మనకు రావలసిన ప్రత్యేక హోదా రాలేదు. ఇలా ఆంధ్రకు వెన్నుపోటు పొడిచిన రజిత్ భార్గవ్ లాంటి వారు ఒక్క క్షణం కూడా ఆంధ్రా లో ఉండటానికి అనర్హులు. సీఎం జగన్ రెడ్డి తక్షణం ఈ రజిత్ భార్గవ్ ను కేంద్రానికి సరెండర్ చేయాలి. అతను రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తించటానికి వీలులేదు. ఇది ఆంధ్రుల ఆత్మ గౌరవానికి సంధించిన అంశం. సీఎం జగన్ రెడ్డి కి ఆంధ్రుల హక్కు అయిన ప్రత్యేక హోదాపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణం అతన్ని కేంద్రానికి సరెండర్ చేయాలి" అని రఫీ డిమాండ్ చేశారు.

## నందమూరి హరికృష్ణ 5వ వర్థంతి

- హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**మంగళగిరి (చైతన్యరథం):** తెలుగు ప్రజల గుండెల్లో చైతన్య రథసారధిగా అందరి వాడుగా నందమూరి హరికృష్ణ నిలిచిపోతారని మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ తనయుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ ఐదవ వర్థంతిని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించారు. హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోట పార్థసారథి మాట్లాడుతూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకున్న వ్యక్తి హరికృష్ణ అని అన్నారు. నాడు నందమూరి తారకరామారావు తలపెట్టిన ప్రజాచైతన్య యాత్రను లక్షలాది కిలోమీటర్లు తానే స్వయంగా నడుపుతూ రాష్ట్రం నలుమూలల పర్యటించారన్నారు. అను నిత్యం తండ్రికి తోడుగా ఉంటూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి వీర వెంకట సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, కొమ్మా సుకుమార్, ఊట్ల శ్రీమన్నారాయణ, అబ్దుల్ మజీద్, వేమూరి మైనార్ బాబు, అన్నం నాగబాబు, జొన్నాదుల బాలకృష్ణ, వాకా మాధవరావు, షేక్ సుభాని, కఠారి అప్పారావు, ఎర్రగుంట్ల భాగ్యరావు, వెలగపాటి విలియం, వాకా మంగరావు, షేక్ హుస్సేన్(పార్క్ రోడ్డు), కఠారి సత్యనారాయణ, అప్పల శాంతి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూకశ్మీర్ హోదాపై కేంద్రాన్ని నిలదీసిన సుప్రీం

- జమ్మూ అండ్ కశ్మీర్ తిరిగి రాష్ట్ర హోదా పొందుతుందని, లధఖ్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంటాయన్న తుషార్
- ఆగస్టు 31 కల్లా సమగ్ర వివరణ కోరిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో చెప్పాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను కేంద్రం 2019లో రద్దు చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన క్రమంలో 370 అధికరణపై కోర్టులో ఉన్న పలు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం మంగళవారంనాడు విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది.

సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నకు కేంద్రం తరఫున హాజరైన సొలిసిటల్ జనరల్ తుషార్ మెహతా సమాధానమిస్తూ, జమ్మూ అండ్ కశ్మీర్, లధఖ్‌లను కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం "తాత్కాలిక చర్య" మాత్రమేనని అన్నారు. భవిష్యత్తులో జమ్మూకశ్మీర్ తిరిగి రాష్ట్రహోదా పొందుతుందని, లధక్ కేంద్రపాలిత ప్రాంతంగానే ఉంటుందని చెప్పారు. అత్యున్నత స్థాయిలో సమావేశానంతరం ఆగస్టు 31వ తేదీ కల్లా దీనిపై సమగ్ర వివరణను కోర్టుకు సమర్పించగలనని తెలిపారు.

**తాత్కాలికం ఎంతవరకు? ఎన్నికలు ఎప్పుడు?**

తుషార్ మెహతా సమాధానంపై ధర్మాసనం తిరిగి ప్రశ్నిస్తూ, మీరు చెబుతున్న 'తాత్కాలికం' ఎంతవరకు? జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అని ప్రశ్నించింది. దీనిపై ఏదైనా రోడ్‌మ్యాప్ ఉందా? అని నిలదీసింది. "ఆ రోడ్ మ్యాప్ ఏమిటో మాకు చూపించండి. దీనిపై మీరు ఒక ప్రకటన చేయాల్సి ఉంటుంది.

ఒక రాష్ట్రాన్ని మీరు యూటీగా ఎందుకు మార్చారు? ఎంత వరకూ ఇది కొనసాగుతుంది? ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనేది చాలా ముఖ్యం" అని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై మెహతా స్పందిస్తూ, 370వ అధికరణ రద్దు తర్వాత తొలిసారిగా జమ్మూకశ్మీర్‌లో 2020లో జిల్లా అభివృద్ధి మండలి (డీడీసీ) ఎన్నికలు నిర్వహించామని చెప్పారు.

370 అధికరణ రద్దుకు ముందు, ఆ తర్వాత పరిస్థితిని వివరిస్తూ, అక్కడ ఆందోళనలు, దాడుల కారణంగా బ్యాంకులు, విద్యాసంస్థలు అప్పట్లో తరచు మూతపడేవని అన్నారు. ఇప్పుడు శాంతి నెలకొందని, ప్రశాంత పరిస్థితులున్నాయని తెలిపారు.

## పటాకుల దుకాణంలో అగ్నిప్రమాదం

- ముగ్గురు సజీవ దహనం

హావేరి : కర్ణాటకలోని హావేరీ జిల్లాలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. జిల్లాలోని అలదకట్టి గ్రామంలోగల ఓ పటాకుల దుకాణంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదం లో దుకాణంలో ఉన్న ముగ్గురు సజీవ దహనమయ్యారు. కాగా, క్రాకర్స్ షాప్‌లో మంటలు చెలరేగగానే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు మంటలను ఆర్పివేశారు. అనంతరం దుకాణంలోకి వెళ్లి చూడగా మూడు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆ మూడు మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించారు. కాగా, దుకాణంలోని బాణాసంచాకు పొరపాటున నిప్పు అంటుకోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## 64 ఏళ్ల మహిళ మెదడులో ఏలిక పాము

- మానవ మెదడులో ఏకంగా 8 సెంటిమీటర్ల పొడవున్న ఏలిక పాము





ఓ మహిళ మెదడులో ఏకంగా 8 సెంటిమీటర్ల పొడవు, బతికున్న ఏలికపామును వైద్యులు గుర్తించారు. వైద్యశాస్త్రంలో ఇలాంటి ఘటన ఇదే మొదటిసారి. కాగా సదరు మహిళలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఒత్తిడి వంటి లక్షణాలు కనిపించాయని వైద్యులు తెలిపారు. 'ది గార్డియన్' రిపోర్ట్ ప్రకారం.. ఆస్ట్రేలియాలోని న్యూసౌత్ వేల్స్‌కు చెందినవారని, ఆమె వయసు 64 సంవత్సరాలని పేర్కొంది. తొలుత పొత్తి కడుపులో నొప్పి, డయేరియాతో బాధపడుతూ జనవరి 2021లో స్థానిక హాస్పిటల్‌లో బాధిత మహిళ చేరింది. ఆ తర్వాత పొడిదగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు స్థిరంగా కొనసాగాయి. 2022 నాటికి లక్షణాల జాబితాలో మతిమరుపు, ఒత్తిడి చేరడంతో ఆమె రాజధానిలోని కాన్‌బెర్రా హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. అక్కడ ఎంఆర్‌ఐ స్కాన్ చేయగా మెదడు అసాధారణ స్థితిని వైద్యులు గుర్తించారు. సర్జరీ నిర్వహించాల్సిన అవసరం ఉందని భావించారు. నిజానికి సర్జరీ నిర్వహించడానికి ముందు బ్రెయిన్‌లో ఏలికపాము ఉంటుందని భావించలేదని కాన్‌బెర్రా హాస్పిటల్ ఇన్ఫెక్షన్ వ్యాధుల వైద్యుడు డాక్టర్ సంజయ సేననాయకే చెప్పారు. సాధారణంగా న్యూరాలజిస్టులు మెదడులో ఇన్ఫెక్షన్లకు సంబంధించిన కేసులను పరిశీలిస్తుంటారన్నారు. కానీ వైద్య వృత్తిలో ఒకే ఒక్కసారి ఎదురయ్యే ఘటన ఇదని అన్నారు. ఏలికపాము ఉంటుందని తమలో ఏ ఒక్కరూ అనుకోలేదని అన్నారు. మెడికల్ హిస్టరీలో అరుదైన కేసు అని సంజయ సేననాయకే వ్యాఖ్యానించారు. సర్జరీ ద్వారా బయటకు తీసిన ఏలికపాము బతికే ఉందని, పరీక్షల నిమిత్తం దానిని నేరుగా లేబోరేటరీ తీసుకెళ్లామని తెలిపారు.

## అసోంలో వరదలు : ఉప్పొంగుతున్న బ్రహ్మపుత్ర

- 15కు చేరిన మృతుల సంఖ్య
- 17 జిల్లాల్లో ప్రభావం..
- పంటలకు భారీ నష్టం
- వరద ఉధృతికి కొట్టుకుపోయిన మూగజీవాలు



గువాహటి : అసోం రాష్ట్రాన్ని వరదలు ముంచె త్తుతున్నాయి. భారీ వర్షాల కారణంగా బ్రహ్మపుత్ర నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పలు జిల్లాల్లో వరదలు పోటెత్తాయి. అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. వరదల కారణంగా ఇప్పటి వరకు 17 జిల్లాల్లో సుమారు 1.90 లక్షల మంది ప్రభావితమయ్యారు. తాజాగా ఇవాళ కూడా వరదల వల్ల శివసాగర్ జిల్లాలో ఒకరు మరణించారు. దాంతో ఇప్పటి వరకు వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 15 కు పెరిగింది.

రాష్ట్రంలోని 17 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయని, ఈ వరదల కారణంగా 1,90,675 మంది ప్రభావితమయ్యారని అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొంది. లఖింపూర్ జిల్లాలో ఎక్కువగా 47,338 మందిపై వరదల ప్రభావం పడింది. ఆ తర్వాత ధేమాజీలో 40,997 మంది ప్రభావితమయ్యారు. ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల నదుల్లో నీటిమట్టం పెరిగిందని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వివిధ నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయని ఏఎస్‌డీఎంఏ తన ప్రకటనలో పేర్కొంది. ఎగువ నుంచి వరద తాకిడి ఎక్కువ కావడంతో గువాహటి వద్ద బ్రహ్మపుత్ర నదిలో, జోర్హాట్‌లోని నిమ్తి ఘాట్‌లో ఫెర్రీ సర్వీసులను నిలిపివేశారు. వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో 8,086.40 హెక్టార్ల పంట భూములు వరద నీటిలో మునిగిపోయాయి. అంతేగాక పలు చోట్ల పశువులు, మేకలు, గొర్రెలు తదితర మూగ జీవాలు కొట్టుకుపోయాయని ఏఎస్‌డీఎంఏ తెలిపింది.

# జీ - 20 సదస్సులో భారీ నటరాజ విగ్రహం

- తమిళనాడు నుంచి ఢిల్లీకి చేరుకోనున్న నటరాజ విగ్రహం
- రెండు రోజులు.. 2500 కి.మీ ప్రయాణం..
- ఎత్తు 22 అడుగులు, స్టాండ్ 6 అడుగులు
- ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహం



ఢిల్లీ : సెంట్రల్ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ (జీ-20లో నటరాజ విగ్రహం) ఆధ్వర్యంలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద నటరాజ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తారు. ప్రపంచంలోని అతిపెద్ద నటరాజ విగ్రహాలలో ఒకటి కుంభకోణం తాలూకాలోని స్వామిమలైలోని దేవ సేనాపతి శిల్పకళాశాలలో తయారు చేయబడింది.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంస్కృతిక శాఖ నిర్మించిన ఈ విగ్రహాన్ని చోళ శైలిలో రూపొందించారు. ఈ సమ్మిట్‌లో అమెరికా ప్రెసిడెంట్‌తో పాటు పలువురు ముఖ్యమైన విదేశీ నేతలు పాల్గొంటారు కాబట్టి.. భద్రతా కారణాల రీత్యా ఆ విగ్రహం పనులు పూర్తి కాకముందే ఢిల్లీకి తీసుకెళుతున్నారు. మిగిలిన 25 శాతం పనులను పూర్తి చేసేందుకు స్వామిమలై నుంచి 15 మంది సిబ్బంది విగ్రహాన్ని పూర్తిగా రూపొందించేందుకు ఢిల్లీకి వెళ్లనున్నారు.

**విగ్రహం 28 అడుగుల ఎత్తు..**

ఈ భారీ నటరాజ విగ్రహం 28 అడుగుల ఎత్తు, 21 అడుగుల వెడల్పు, 25 టన్నుల బరువు ఉంటుంది, ఇది కంచుతో తయారు చేయబడింది. 10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ విగ్రహం ప్రపంచంలోనే మొదటి.. అతిపెద్ద నటరాజ కాంస్య విగ్రహం.

**తమిళనాడుకు చెందిన ఈ విగ్రహం ప్రత్యేకం..**

ఈ నటరాజ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదని, దీనిని ఢిల్లీకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీనిని ట్రక్కులో ఇక్కడకు తీసుకువచ్చారు, ఇందులో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారులు కూడా ఉన్నారు. ఈ వాహనం తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మీదుగా ఢిల్లీకి చేరుకుంది. శిఖరాగ్ర సదస్సు జరిగే ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో 19 టన్నుల ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఈ విగ్రహం సామాన్యమైనది కాదు, బంగారం, వెండితో సహా 8 లోహాలతో తయారు చేయబడింది. ఈ విగ్రహాన్ని 6 నెలల క్రితం కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇప్పుడు అది సిద్ధంగా ఉంది, విగ్రహం మొత్తం ఎత్తు 22 అడుగులు కాగా దాని స్టాండ్ 6 అడుగులు. సెప్టెంబర్ 9-10 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో జీ-20 సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు అమెరికా, చైనా, కెనడా, యూకే సహా పలు పెద్ద దేశాల అధినేతలు ఢిల్లీ వస్తున్నారు. అందుకే పెద్ద ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

ఈ సంవత్సరం జీ-20కి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది.

## ఇండోనేషియాలో భూకంపం..



ఇండోనేషియాలోని బాలి, లాంబాక్ దీవులకు ఉత్తరాన సముద్రంలో మంగళవారం తెల్లవారుజామున 7.0 తీవ్రతతో బలమైన భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం ఇండోనేషియాలోని మాతరానికి ఉత్తరంగా 201 కిలోమీటర్ల దూరంలో భూమి ఉపరితలం నుంచి 518 కిలోమీటర్లు దిగువన ఉందని యూరోపియన్-మెడిటరేనియన్ సీస్మోలాజి కల్ సెంటర్ తెలిపింది. సముద్రగర్భంలో లోతుగా సంభవించి న భూకంపం ఫలితంగా సునామీ వచ్చే ప్రమాదం లేదని యూఎస్ సునామీ హెచ్చరిక వ్యవస్థ తెలిపింది.ఇండోనేషియా, యుఎస్ జియోలాజికల్ ఏజెన్సీలు భూకంప తీవ్రతన్ 7.1గా పేర్కొన్నాయి. ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ ప్రకారం, బాలి, లాంబాక్‌లోని తీర ప్రాంతాలలో తెల్లవారుజామున 4 గంటలకు భూకంపం సంభవించింది.

దాని తర్వాత 6.1, 6.5 తీవ్రతతో రెండు భూకంపాలు సంభవించాయి. బాలి మెర్ద్యూర్ కుటా బాలిలోని పర్యాటకులు కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు అనుభవించిన తర్వాత వారి గదుల నుంచి బయటకు పరుగు లు తీసినట్టుగా సమాచారం. భూకంపం చాలా లోతుగా ఉన్నం దువల్ల ఆస్తి నష్టం జరగలేదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇండోనేషియాలో తరుచూ భూకంపాలు వస్తుంటాయి. రెండు వారాల క్రితం కూడా అక్కడ భూకంపం సంభవించిం ది. ఇండోనేషియాలోని మలుకు ప్రావిన్స్‌లోని టువల్ అనే నగ రానికి 142 కి.మీ దూరంలో భూకంపం సంభవించింది. 270 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా కలిగిన ఇండోనేషియాలో అగ్నిపర్వతాలు, సునామీలు, భూకంపాలు వంటి విపత్తులు తరచూ వస్తుంటాయి.

## ఇమ్మిగ్రేషన్ విధానం మార్చాలి అన్న బైడెన్ వర్గం




అమెరికాలో కాలం చెల్లిన ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని బైడెన్ కార్యవర్గం దేశ కాంగ్రెస్‌ను కోరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. ప్రస్తుత విధానంలో కొన్ని తాత్కాలిక వీసాలపై ఉన్న ఉద్యోగులు ఉపాధి కోల్పోతే.. కొత్త ఉద్యోగం వెతుక్కోవడం, వేరే రకం వీసా పొందడం లేదా స్వదేశానికి వెళ్లడానికి కేవలం 60 రోజుల వ్యవధి మాత్రమే ఉంటోంది.

కాలం చెల్లిన ఈ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని ఇప్పటికే చాలా సార్లు కాంగ్రెస్‌కు చెప్పాం. 20 ఏళ్ల క్రితం మార్పులు జరిగిన తాత్కాలిక వీసా విధానం మొత్తాన్ని అప్‌డేట్ చేసే విషయంలో మేము చాలా స్పష్టంగా ఉన్నాం. కాంగ్రెస్ దానిపని అది పూర్తి చేసి.. చట్టాన్ని ఆమోదించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం మనం ఉన్న 21వ శతాబ్దానికి అనుగుణంగా వీసా విధానాలను మార్చాల్సిన అవసరం ఉందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్ రోజువారీ ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు. జోబైడెన్ అధికారంలోకి వచ్చిన తొలిరోజే ఇమ్మిగ్రేషన్ చట్టంలో నాలుగో సవరణను ముందుకు తీసుకొచ్చారని కరీన్ గుర్తు చేశారు. ఆయన ఇమ్మిగ్రేషన్‌లో మార్పులపై చాలా పట్టుదలతో ఉన్నారన్నారు. ఈ కాలం చెల్లిన వ్యవస్థ మారాల్సిన అవసరం ఉందని బైడెన్ బలంగా భావిస్తున్నారన్నారు.

# వక్రబుద్ధి చూపించిన చైనా..కొత్త మ్యాప్

**చైనా తాజాగా విడుదల చేసిన 2023 ప్రామాణిక మ్యాప్‌లో మొత్తం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, అక్సాయ్ చిన్ ప్రాంతమంతా తమ భూభాగమని వక్రబుద్ధి చూపించింది**



భారత్ విషయంలో చైనా మరోసారి తన వక్రబుద్ధిని చాటుకున్నది. భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్ అక్సాయ్ చిన్ తమ దేశంలో భాగమేనని తేల్చిచెప్పింది. ఆ రెండు ప్రాంతాలు తమవేనని పేర్కొటూ స్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేసింది. చైనా సహజ వనరుల శాఖ '2023 ఎడిషన్ ఆఫ్ ద స్టాండర్డ్ మ్యాప్ ఆఫ్ చైనా' పేరుతో ఈ మ్యాపుల్ని రూపొందించింది. డిజిటల్, నావిగేషన్ మ్యాపుల్ని కూడా విడుదల చేస్తున్నట్లు డ్రాగన్ అధికారిక మీడియా గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. భారత భూభాగాలతో పాటు తైవాన్‌ను, సౌత్ చైనా సముద్రాన్నీ మ్యాప్‌లో పొందుపరిచింది. చైనా సరిహద్దులు.. అందులో భూభాగాల్ని తెలుపుతూ ఈ మ్యాపుల్ని రూపొందించగా.. భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, అక్సాయిచిన్ ప్రాంతాల్ని తమ భూభాగాలుగా చూపింది. ఈ మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 ప్రాంతాల పేర్లను ప్రామాణీకరిస్తూ మ్యాపును రూపొందించడం గమనార్హం. 1962 లో కశ్మీర్‌లో భాగంగా ఉన్న అక్సాయ్ చిన్‌ను డ్రాగన్ దేశం ఆక్రమించుకున్నది. అప్పటి నుంచి ఈ భూభాగంపై భారత్, చైనాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. అరుణాచల్ లోని ప్రాంతాలకు చైనా పేర్లు సూచిస్తూ ఈవిధంగా డ్రాగన్ మ్యాపులు విడుదల చేయటం ఇది మూడోసారి. ఈ ఏడాది ఏప్రిల్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 ప్రాంతాల పేర్లను చైనీస్, టిబెటన్, పిన్‌యున్ భాషల్లో చైనా సివిల్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఆమోదించింది. మొదటిసారి 2017లో చైనా ఆరు ప్రాంతాల పేర్లు మార్చింది. ఆ తర్వాత 2021 డిసెంబరులో మరో 21 ప్రదేశాలకు కొత్త పేర్లు పెట్టింది. ఈ పేర్లు మార్చడాన్ని చైనా తన వాదనలకు మరింత బలం చేకూర్చే ప్రయత్నంగా భావిస్తున్నారు. అయితే, అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని భారత్ పలుసార్లు స్పష్టం చేసింది.

తైవాన్ తమ భూభాగమేనని చైనా వాదిస్తోంది. ఈ విషయంలో ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. తైవాన్ ద్వీపం చుట్టూ ఇటీవల నేవీ షిప్‌లతో చైనా డ్రిల్స్ నిర్వహించింది. మరోవైపు, దక్షిణ చైనా సముద్రంలో అతిపెద్ద భాగంగా ఉన్న నైన్ డ్యాష్ లైన్‌ను కూడా చైనా తమ ప్రాంతంగా చూపించుకున్నది. కానీ సౌత్ చైనా సముద్రంలో తమకూ వాటా ఉందంటూ వియత్నాం, ఫిలిప్పీన్, మలేసియా, బ్రూనై, తైవాన్ వాదిస్తున్నాయి.

# అమెరికా యూనివర్సిటీలో కాల్పులు.. ప్రొఫెసర్ మృతి

అమెరికాలో మరోసారి తుపాకుల మోత దద్దరిల్లింది. నార్త్ కరోలినా యూనివర్సిటీలో ఓ విద్యార్థి విచక్షణరహితంగా కాల్పులకు జరిపాడు. కాగా, ఈ కాల్పుల్లో యూనివర్సిటీకి చెందిన ఓ ప్రొఫెసర్ మృతి చెందాడు. మరో ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం దాదాపు 2 గంటల 30 నిమిషాల సమయంలో దుండగులు యూనివర్సిటీలోని సైన్స్ భవనంలో కాల్పులు జరిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని కాల్పులకు తెగబడ్డ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాల్పులు జరపడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. కాగా, యూనివర్సిటీలో కాల్పుల



కలకలం రేపడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో అధికారులు యూనివర్సిటీకి లాక్ డౌన్ ప్రకటించారు.

# అమెరికాలో కుల వివక్ష వ్యతిరేక బిల్లు ఆమోదించిన కాలిఫోర్నియా




అమెరికా(USA)లోని కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీ కుల వివక్ష వ్యతిరేక బిల్లుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల వారిని వివక్షత నుంచి రక్షించేందుకు వీలుగా దీనిని తీసుకొచ్చింది. ఈ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ సోమవారం 50-3 మెజార్టీతో పాస్ చేసింది. ఇక దీనిపై గవర్నర్ గవిన్ న్యూసమ్ సంతకం చేస్తే చట్టంగా మారుతుంది. ఈ చట్టం పరిధిలోకి కులాలను తీసుకొచ్చి వివక్షత నుంచి వాటికి రక్షణ కల్పిస్తోంది. ఈ బిల్లును తొలిసారి అయిష వాహబ్ ప్రవేశపెట్టారు. దీనికి దేశవ్యాప్తంగా పలు కుల, జాతులకు చెందిన ఉద్యమ సంఘాలు మద్దతు తెలిపాయి. తాజాగా బిల్లు ఆమోదం పొందడంపై వాహబ్ ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. ఎస్‌బీ 403 బిల్లుకు మద్దతుగా ఓటు వేసిన అసెంబ్లీ సభ్యులకు ధన్యవాదాలు. సుదీర్ఘ కాలంగా వివక్షకు గురైన ప్రజలను ఈ బిల్లుతో మేము కాపాడుతాము" అని ట్వీట్ చేశారు. కానీ, బిల్లుపై 'హిందూస్ ఆఫ్ నార్త్ అమెరికా' స్పందిస్తూ.. కాలిఫోర్నియా చరిత్రలో ఇదొక చీకటి రోజుగా అభివర్ణించింది. ఈ బిల్లుతో కాలిఫోర్నియా పౌరహక్కుల చట్టాలు, ఎడ్యుకేషన్, హౌసింగ్ కోడ్ వంటి వాటిల్లో మార్పులు వస్తాయి. వారసత్వ కేటగిరి కింద కులాన్ని చేర్చి సంరక్షిస్తాయి. ఈ బిల్లుపై ఈక్వాలిటీ ల్యాబ్స్ డైరెక్టర్ తెన్మోలి సౌందర్యరాజన్ స్పందిస్తూ.. "రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 700 సమావేశాలు నిర్వహించారు. వీటిల్లో కుల సమానత్వ రక్షణకు నినదించారు. కులాన్ని జీవితాంతం భరించి.. వాటి కారణంగా అణచివేతకు గురై జీవితాంతం పోరాడిన వ్యక్తిగా కష్టాలు నాకు తెలుసు" అని పేర్కొన్నారు.

# యూకేలో వందలాది విమానాలు రద్దు



తాజాగా యూకేలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక సమస్య రావడంతో దేశవ్యాప్తంగా కొన్ని వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. కొన్ని విమానాలు రద్దు కాగా మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో వందల సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయంలో విమానాల కోసం పడిగాపులు గడిపారు. కొన్ని ప్రదేశాలకు విమాన సర్వీసులు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ సాంకేతిక సమస్యను కొన్ని గంటల వ్యవధిలోనే సరిచేశారు. కానీ, విమానయాన సర్వీసుల్లో, ఎయిర్ పోర్టుల్లో జాప్యం కొనసాగుతోంది. ఈ పరిస్థితి కొన్ని రోజులపాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిపై హీత్రూ విమానాశ్రయం సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది. విమాన సర్వీసు షెడ్యూల్ అమల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో మంగళవారం టికెట్లు బుక్ చేసుకొన్నవారు ఎయిర్ పోర్టుకు బయల్దేరే ముందు విమానయాన సంస్థను సంప్రదించండి అని వెల్లడించింది సదరు సంస్థ. ఇక గాట్విక్ ఎయిర్ పోర్టు మాత్రం నేటి నుంచి సాధారణ షెడ్యూల్లో విమానాలను నడపాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తోంది. కానీ, ప్రయాణికులు విమానాల స్టేటస్‌ను ఎయిర్ లైన్స్ వద్ద ధ్రువీకరించు కొని బయల్దేరాలని వెల్లడించింది. లూటన్ ఎయిర్ పోర్టులో షెడ్యూల్ జాప్యాలు నెలకొన్నాయి. యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్లో సమస్యను సోమవారం మధ్యాహ్నం గుర్తిం చింది. దాదాపు నాలుగు గంటలపాటు ఇది మొరాయించినట్లు తెలుస్తోంది. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు మొదలయ్యాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో జాప్యం మొదలైంది. ఈ లోపాన్ని గుర్తించిన వెంటనే సరిచేసినట్లు నాట్స్ వెల్లడించింది. కాకపోతే విమాన ప్రయాణాలు సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని తెలిపింది. ఈ విషయం పై నాట్స్ స్పందిస్తూ.. మేము ఈ లోపం కారణంగా ప్రభావిత సర్వీసులను సాధారణ స్థితికి చేర్చేందుకు విమానయాన సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాము. మా ఇంజినీర్లు జాగ్రత్తగా ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్ పనితీరును గమనిస్తున్నారు. మేము సాధారణ స్థితికి చేరతాం అని వెల్లడించింది.

## ఇరిగేషన్ ప్రాజెక్టుల కనీస నిర్వహణ లేక

# పులిచింతల, అన్నమయ్య, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయాయి.










# ఇదేనా ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ?

